Follow: @ANNTELUGU

09-04-2025

# మహా పత్రిక

ANN తెలుగు

బుధవారం, హైదరాబాద్ | సంపుటి- 22 | సంచిక- 128 | పేజీలు-08 | వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI   REGISTERED NUMBER: APTEL/2003/09316   WWW.EPAPER.MAHAADAILY.COM





టాప్ న్యూస్

## తగ్గాల్సిందే ట్రంప్


- చైనాతో ట్రేడ్ వార్ పై ప్రభుత్వానికి మస్క్ హితవు
- తగ్గేదేలే అంటూ ఖరాఖండిగా చెప్పిన ట్రంప్



02

## ఆర్ఎస్ఎస్ ను పటేల్ బ్యాన్ చేశారు

- ఆ సంస్థతో ఆయనకు సంబంధమేంటి?:
- నెహ్రూ, పటేల్‌ల సఖ్యత చాలా గొప్పది
- సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు



02

## ఈ నెల 10 నుంచి రిజిస్ట్రేషన్ లకు స్లాట్ లు

- ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- చట్టసవరణ తో డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



03



# పత్తి కొనుగోళ్లలో.. దేశంలోనే తెలంగాణ నెం.1

## కేంద్ర ప్రభుత్వ ప్రకటన

### రెండో స్థానంలో మహారాష్ట్ర, మూడో స్థానంలో గుజరాత్

### ముఖ్యమంత్రి రేవంత్ చిత్తశుద్ధితో వ్యవసాయ విజయం

**పద్ధతిగా.. సాగు...**

తెలంగాణలో వ్యవసాయరంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతిగా సాయమందిస్తున్నారు. విపక్షాలు ఎంత గగ్గోలు పెట్టినా, తన పని తాను పద్ధతిగా చేసుకు పోతున్నారు. పత్తి కొనుగోళ్లలో తెలంగాణ నెంబర్ వన్ నిలవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు మంత్రులు, నేతలు అభినందనలు తెలిపారు. పత్తి, ధాన్యం కొనుగోళ్లలో గత రికార్డులను ప్రభుత్వం అధిగమించగా, వ్యవసాయరంగం మెరుగుపడింది. రుణమాఫీ, రైతుభరోసాతో పాటు సకాలంలో నీరందించడం, ఎరువుల కొరత లేకుండా చూడడం.. తెలంగాణ వ్యవసాయ విజయంలో కీలక భూమిక పోషించాయి.

**హైదరాబాద్, మహా:** తెలంగాణ వ్యవసాయరంగంలో పురోగమిస్తోంది. భారతీయ వ్యవసాయరంగంలో తన ప్రత్యేకత చాటుకుంటోంది. గత రికార్డులను అధిగమిస్తూ ముందుకు సాగుతోంది. ఈ ఏడాది పత్తి కొనుగోళ్లలో దేశంలోనే తెలంగాణ నెం.1 స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుత పత్తి సీజన్ (202425)కు సంబంధించి మార్చి 31 2025 వరకు జరిగిన కొనుగోళ్లలో తెలంగాణ అత్యధికంగా 40 లక్షల బేళ్ల సేకరణను నమోదు చేసిందని మంగళవారం టెక్స్‌టైల్స్ శాఖ తెలిపింది. ఆ తర్వాత 30 లక్షల బేళ్లతో మహారాష్ట్ర, 14 లక్షల బేళ్లతో గుజరాత్ ఉన్నాయని తెలిపింది. గణనీయమైన సేకరణ సాధించిన ఇతర రాష్ట్రాల్లో కర్ణాటక (5 లక్షల బేళ్లు), మధ్యప్రదేశ్ (4 లక్షల బేళ్లు), ఆంధ్రప్రదేశ్ (4 లక్షల బేళ్లు), ఒడిశా (2 లక్షల బేళ్లు). హర్యానా, రాజస్థాన్ మరియు పంజాబ్‌లలో 1.15 లక్షల బేళ్ల సేకరణ జరిగినట్లు తెలిపింది. మొత్తం పత్తి ఉత్పత్తి చేసే అన్ని రాష్ట్రాలలో సుమారు 21 లక్షల మంది పత్తి రైతులకు రూ.37,450 కోట్లు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సీసీఐ ద్వారా దేశవ్యాప్తంగా 508 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎంఎస్పీ కింద 100 లక్షల బేళ్లకు సమానమైన 525 లక్షల క్వింటాళ్ల విత్తన పత్తిని విజయవంతంగా సేకరించినట్లు పేర్కొంది.





## సబర్మతి ఆశ్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

మహా: సీఎం రేవంత్ రెడ్డి అహ్మదాబాద్ లోని సబర్మతీ ఆశ్రమం సందర్శించారు. జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మా గాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను సీఎం అక్కడి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో గాంధీ వాడిన చరఖాను తిప్పి దాన్ని పరిశీలించారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కాగా గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే రెండు రోజుల ఏఐసిసి ప్రత్యేక కార్యక్రమాలు, సీడబ్ల్యుస సమావేశాల కోసం సీఎం రేవంత్ రెడ్డి గుజరాత్ వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన సబర్మతీ ఆశ్రమాన్ని విజిట్ చేశారు.

## ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తాం

**కిల్ బిల్.. రూ.4 వేల కోట్లు!**

**ఇరాన్ నేతలకు హమాస్ అభ్యర్థన**

ఆ దన్నుతోనే అక్టోబరు 7 నరమేధం..

ఇజ్రాయెల్ చేతికి పత్రసహిత ఆధారాలు

07



## కడియం సవాల్

నాపై చేస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నా

ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడినట్లు నిరూపించిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య లు సాక్ష్యాలు, ఆధారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తా

ఫారెస్ట్ భూములను కాపాడుతా.. పట్టా భూముల రైతులకు న్యాయం చేస్తా

దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తా.. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

02

# ఉరే సరి

## దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసు

### ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

### ఐదుగురు దోషులకు ఉరిశిక్ష ఖరారు

### జంట పేలుళ్ళలో 18 మంది మృతి, 131 మందికి గాయాలు

### 12 ఏళ్ల తర్వాత తుది తీర్పు ఇచ్చిన హైకోర్టు



**హైదరాబాద్, మహా :** దాదాపు 12 ఏళ్ళ క్రితం జరిగిన దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసులో ఐదుగురు దోషులకు హైకోర్టు ఉరిశిక్షను ఖరారు చేసింది. బాంబు పేలుళ్ల కేసులో దోషుల పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఐదుగురు నిందితులకు 2016లో ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్షను విధించగా, ఎన్ఐఏ కోర్టు తీర్పును రద్దు చేయాలని వారంతా హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్లారు. ఆ ఐదుగురు నిందితులు చేసిన అప్పీళ్లను తిరస్కరించి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది.

**అసలు జరిగింది ఇది...**

2013 ఫిబ్రవరి 21వ తేదీన మొదటి పేలుడు రాత్రి 7 గంటల సమయంలో మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే దిల్‌సుఖ్‌నగర్‌లోని 107 నంబరు గల బస్‌స్టాప్ వద్ద జరిగింది. మరికొద్ది క్షణాల వ్యవధిలో కోణార్క్ థియేటర్ సమీపంలోని ఏ1 మిర్చి సెంటర్ వద్ద రెండో పేలుడు సంభవించింది.



మిగతా 2లో



## భారతీయ విద్యార్థులకు ట్రంప్ షాకులు

- కారు ఓవర్ స్పీడ్ నడిపినా వీసా క్యాన్సిల్
- వీసా రద్దు చేసి విమానం ఎక్కిస్తున్న అధికారులు
- సిగ్నల్ జంప్ చేసినా షాకే

వివరాలు 2లో

## వాణిజ్య పన్నుల ఆదాయ వృద్ధి

**గత ఏడాది కంటే 7.2 శాతం ఆదాయం పెరుగుదల**

**పన్నుల ద్వారా తెలంగాణ సర్కారుకు రూ.75,149 కోట్ల ఆదాయం**

**ఫలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు**

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి పరంగా గణనీయమైన పురోగతి సాధించింది. గత సంవత్సరాల జడత్వాన్ని అధిగమించి, శాఖ ఆదాయ వృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. 2022-23లో శాఖ పరిధిలోని అన్ని చట్టాల కింద ఆదాయ వసూలు రూ. 70,636 కోట్లు కాగా, 2023-24లో ఇది అతి స్వల్పంగా పెరిగి రూ. 70,721 కోట్లకు చేరింది.

మిగతా 2లో





## సింగపూర్‌లో అగ్నిప్రమాదం

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడికి గాయాలు
- ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

03

## కేటీఆర్ ను కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి

**ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు**


- అందుకే బీఆర్ఎస్ సర్కారు అవినీతిపై చర్యల్లేవు
- కేంద్రమంత్రి బండిసంజయ్



02

## బీజేపీ, రేవంత్ మైత్రి

- 400 ఎకరాల వెనుక భారీ కుంభకోణం
- రెండు రోజుల్లో ఆధారాలు బయటపెడతా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



03

# కడియం సవాల్

## నాపై చేస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నా

ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడినట్లు నిరూపించిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య లు సాక్ష్యాలు, ఆధారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తా

ఫారెస్ట్ భూములను కాపాడుతా.. పట్టా భూముల రైతులకు న్యాయం చేస్తా

దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తా.. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హన్మకొండ, మహా:** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నాపై చేస్తున్న భూ కబ్జా ఆరోపణలను సాక్ష్యాదారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. మీలో నిజంగా తెలంగాణ పౌరుషం ఉంటే, మీ ఒంట్లో చీము, నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలని కడియం డిమాండ్ చేశారు. హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత మూడు, నాలుగు రోజులుగా బిఆర్ ఎస్ పార్టీ దిన పత్రికలో, టీవీ ఛానల్ లో వచ్చిన వార్త కథనాలు, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అటవీ భూముల ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మసాగర్ మండలం దేవునూర్, ముప్పారం, నారాయణగి గ్రామాలకు చెందిన రైతులు నన్ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టా భూములను అటవీ శాఖ ఆక్రమణపై రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ను కలిసి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలతో జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్దారించి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ వారు జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వే రిపోర్ట్ లో 23మంది రైతులకు సంబందించిన 43.38 ఎకరాల భూమి పట్టా భూమిగా తేలింది. అటవీ శాఖ డ్రాఫ్ట్ లో లేని ఈ భూమి పట్టా భూమి అని నిర్దారించారు. ఈ 23మంది రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ బుక్ లు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి ద్వారా జారీ చేసిన పట్టా పాస్ బుక్ లు కూడా ఇచ్చారని, 2017 నుండి ఈ 23 మంది రైతులకు రైతు బంధు ద్వారా ఆర్థిక సహాయం కూడా అందుతున్నట్లు వెల్లడించారు. అటవీ శాఖ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రపోజల్ ప్రకారం 3 వేల 750 ఎకరాలు ఉండాల్సిన అటవీ భూమికి జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 3 వేల 955 ఎకరాలు అటవీ శాఖ అధీనంలో ఉంది. దీనిని బట్టి రైతుల పట్టా భూములను కూడా అటవీ శాఖ తమ అధినంలో పెట్టుకొని ఇవి కూడా అటవీ భూములే అని బుకాయిస్తోంది. రైతులు వారి పట్టా భూములలో పంటలు వేసుకుంటే పంటలకు నష్టం కలిగించడమే కాకుండా హద్దులను చేరిపేస్తున్నారని, పట్టాదారులైన రైతుల పైన కేసులు పెడుతున్నట్లు తెలిపారు. న్యాయ పరంగా, చట్ట పరంగా హక్కులు కలిగిన రైతుల పక్షాన నేను మాట్లాడుతున్నాని వాళ్ళ ప్రతినిధిగా రైతులకు న్యాయం చేయాలన్నదే నా ప్రయత్నమని తెలిపారు. 30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఒక గుంట భూమి కూడా కబ్జాకు పాల్పడలేదని ఈ రోజు వరకు కూడా ఒక్క ఆరోపణ లేదు, ఒక పోలీస్ కేసు లేదని స్పష్టం చేశారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని వారు నాపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు.

### నేను రెడీ

పల్లా రాజేశ్వర్ రెడ్డి , రాజయ్య, ఇద్దరు అక్కడికి వెళ్లి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి మీడియా ముందే వాస్తవాలను ప్రజలకు తెలియజేసినా నేను సహకరించడానికి సిద్దంగా ఉన్నానని కడియం పేర్కొన్నారు. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని పట్టాదారులైన రైతులకు న్యాయం చేయడంతో పాటు అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. అటవీ భూములను పరిరక్షించడానికి దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే కుడా ఆధ్వర్యంలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరే సరి



(మొదటిపేజీ తరువాయి)

ఈ పేలుళ్ల దాటికి మొత్తం 18 మంది మృత్యువాతపడగా, 131 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో మహిళ, ఆమె గర్భంలో ఉన్న శిశువుకు కూడా గాయాలయ్యాయి. ఈ పేలుడుపై సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి, అప్పట్లో దర్యాప్తు ప్రారంభించారు. ఈ పేలుళ్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని భావించగా, కేంద్ర హోంశాఖ ఆదేశాలతో జాతీయ దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగింది. హైదరాబాద్‌లో నమోదైన ఈ రెండు కేసులు ఎన్ఐఏకి బదిలీ అయ్యాయి. దర్యాప్తు ప్రారంభించిన ఎన్ఐఏ ఇండియన్ ముజాహుద్దీన్ ఉగ్రవాద సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడినట్లు గుర్తించింది. దర్యాప్తులో భాగంగా అహ్మద్ సిద్దిబప్ప జరార్ అలియాస్ యాసిన్ బక్తల్, అబ్దుల్లా అక్తర్ అలియాస్ హద్దిలను 2013లోనే ఇండోనేపాల్ బోర్డర్ సమీపంలో అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు నేరం ఒప్పుకున్నారు. వీరిద్దరు ఇచ్చిన సమాచారం మేరకు బిహార్‌కు చెందిన తహసీన్ అక్తర్, పాకిస్థాన్‌కు చెందిన జియా ఉర్ రెహమాన్‌లను 2014 మేలో రాజస్థాన్‌లో ఉన్నట్లు తెలుసుకున్నారు. వారిని దిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు పుణేకు చెందిన అజీజ్ షేక్‌ను సైతం ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. నిందితుల విచారణలో పేలుళ్లకు కీలక సూత్రధారి మహ్మద్ రియాజ్ అలియా రియాజ్ బక్తల్‌గా గుర్తించారు. కర్ణాటక బక్తల్‌కు చెందిన రియాజ్ బక్తల్ ఇప్పటికీ పాకిస్థాన్‌లో తలదాచుకున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. అతనిపై రెడ్ కార్నర్ నోటీసు సైతం జారీ చేశారు. అయితే ఈ ఘటనపై దర్యాప్తు చేసిన ఎన్ఐఏ ఆరుగురు నిందితులపై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 3 చార్జిషీట్లు దాఖలు చేసింది. ఉగ్రవాద కార్యకలాపాల వ్యవహారంలో గతంలో నిందితులపై కేసులు ఉన్నట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు రియాజ్ బక్తల్ మినహా మిగిలిన ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 2015లో ట్రయల్ కొనసాగింది.

**తొమ్మిదేళ్ళ క్రితమే ఉరిశిక్ష**

విచాణలో భాగంగా 157 మంది సాక్షులను విచారించారు. వారి నుంచి సేకరించిన ఆధారాలు ఎన్ఐఏ కోర్టుకు సమర్పించింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించింది. 2016 డిసెంబర్ 19న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు వారికి జైలు శిక్ష, జరిమానాలతో పాటు ఉరిశిక్ష విధించింది. కాగా ఎన్ఐఏ కోర్టు తీర్పుపై నిందితులు అదే ఏడాది తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి హైకోర్టులో నిందితుల పిటిషన్ పై విచారణ జరుగుతోంది. నిందితులు అంతా ప్రస్తుతం పలు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారు. మంగళవారం దీనిపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చి, వారు దాఖలు చేసిన అప్పీల్‌ను డిస్మిస్ చేసింది.



# భారతీయ విద్యార్థులకు ట్రంప్ షాకులు

- కారు ఓవర్ స్పీడ్ నడిపినా వీసా క్యాన్సిల్
- వీసా రద్దు చేసి విమానం ఎక్కిస్తున్న అధికారులు
- సిగ్నల్ జంప్ చేసినా షాకే

**మహా:** ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులు ప్రస్తుతం అక్కడ ఆందోళనతో గడుపుతున్నారు. ఏ చిన్న పొరపాటు చేసినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని టెన్షన్ పడుతున్నట్లు వెల్లడించారు. కారును ఓవర్ స్పీడ్ తో నడిపినా కూడా అధికారులు వీసా రద్దు చేస్తున్నారని, దగ్గరుండి విమానం ఎక్కించి భారత్ కు తిప్పి పంపుతున్నారని చెప్పారు. సోషల్ మీడియా పోస్టులను నిశితంగా పరిశీలిస్తున్నారని, ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో అర్థం కావడంలేదని చెబుతున్నారు. యూనివర్సిటీ క్యాంపస్ లలో జరుగుతున్న ఆందోళనలతో సంబంధం లేకున్నా గతంలో ట్రాఫిక్ ఉల్లంఘనలను కారణంగా చూపి భారత్ కు చెందిన ఓ విద్యార్థి వీసాను అధికారులు రద్దుచేశారని వార్తలు వెలువడుతున్నాయి. విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు ఇటీవల పెరుగుతున్నాయని, ఇందులో భారతీయ విద్యార్థులు కూడా ఉన్నారని అమెరికా కళాశాలలు పేర్కొంటున్నాయి. ఇటీవల 30 వీసాలు రద్దయయ్యాయని , చాలామంది భారతీయ విద్యార్థులు తనను సంప్రదిస్తున్నారని టెక్సాస్ లోని ఓ లీగల్ ఎక్స్ పర్ట్ తెలిపాడు.

## తగ్గాల్సిందే ట్రంప్


- చైనాతో ట్రేడ్ వార్ పై ప్రభుత్వానికి మస్క్ హితవు
- తగ్గేదేలే అంటూ ఖరాఖండిగా చెప్పిన ట్రంప్

**మహా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ లపై డోజ్ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తొలిసారి స్పందించినట్లు తెలుస్తోంది. చైనా విషయంలో టారిఫ్ యుద్ధాన్ని ఆపాలని, ఈ విషయంలో కాస్త తగ్గితేనే మేలని ట్రంప్ కు సూచించారని సమాచారం. ఇటీవల ట్రంప్ తో జరిగిన భేటీలో మస్క్ ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు తెలిసింది. అయితే, ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియాలు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ కథనాల ప్రకారం.. డొనాల్డ్ ట్రంప్‌తో మస్క్ నేరుగా చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్ లు విధించే విషయంలో మరోమారు ఆలోచించాలని కోరారు. దీనికి ట్రంప్ నిరాకరించారని, టారిఫ్ ల విషయంలో తగ్గేదేలేదని ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం.

# ఆర్ఎస్ఎస్ ను పటేల్ బ్యాన్ చేశారు

## ఆ సంస్థతో ఆయనకు సంబంధమేంటి?: నెహ్రూ, పటేల్‌ల సఖ్యత చాలా గొప్పది

### సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు



**అహ్మదాబాద్:** బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ముందస్తు కుట్ర ప్రకారమే జాతీయ యోధులపై తప్పుడు ప్రచారానికి తెగబడ్డాయని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భావజాలానికి అస్సలు పొంతనే లేదన్నారు. చివరకు ఆర్ఎస్ఎస్‌ను పటేల్ బ్యాన్ కూడా చేయించారని ఖర్గే గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి పాత్రనూ పోషించని ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థ పటేల్ వారసత్వాన్ని క్లెయిమ్ చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యల నుంచి ప్రజల చూపును మరల్చేందుకే మతపరమైన అంశాలను బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు లేవనెత్తుతున్నాయని ఆయన మండిపడ్డారు. దేశంలోని సహజ వనరులను కొద్ది మందికి అప్పగించడం ద్వారా, ప్రభుత్వంపై పట్టును కొనసాగించాలనే దురుద్దేశంతో కేంద్ర సర్కారు ఉందన్నారు. ''కాంగ్రెస్ పార్టీ భారత దేశానికి గత 140 ఏళ్లుగా సేవ చేస్తోంది. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్లకు చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఏమీ లేవు. ఎందుకంటే దేశం కోసం వాళ్లేం చేయలేదు'' అని ఖర్గే ధ్వజమెత్తారు.

**నెహ్రూ, పటేల్‌ల సఖ్యత చాలా గొప్పది**

''పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్‌లకు వైరం ఉండేది అనేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. వాళ్లిద్దరి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండేవని నిరూపించే ఆధారాలు చాలానే ఉన్నాయి. 1937 మార్చి 7న గుజరాత్ విద్యాపీఠ్‌లో సర్దార్ పటేల్ ప్రసంగిస్తూ "ఈ ప్రొవిన్షియల్ ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్‌కు గుజరాత్ తన నిజాయితీని చూపిస్తుంది. మేం కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూజీని పూలతో, విశాల మనసులతో స్వాగతం పలుకుతాం" అని చెప్పారు. ఈ వ్యాఖ్యలను బట్టి నెహ్రూజీపై సర్దార్ పటేల్‌కు ఉన్న ప్రేమను మనం అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ వ్యవహారాల్లో ఏ సందేహం వచ్చినా పటేల్ నుంచి నెహ్రూజీ సలహాలు తీసుకునే వారు. ఇందుకోసం ఒక్కోసారి నేరుగా పటేల్ ఇంటికే వెళ్లేవారు. కొన్నిసార్లు పటేల్ సౌకర్యం కోసం సీడబ్ల్యూసీ సమావేశాలను ఆయన ఇంటి వద్దే ఏర్పాటు చేశారు'' అని కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారు. తెలంగాణ నుండి రాష్ట్ర ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , వంశీచంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల ఆదాయ వృద్ధి

## గత ఏడాది కంటే 7.2 శాతం ఆదాయం పెరుగుదల

### పన్నుల ద్వారా తెలంగాణ సర్కారుకు రూ.75,149 కోట్ల ఆదాయం

### ఫలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు



(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రభుత్వం ఆదాయ పతనాన్ని సమర్థంగా అడ్డుకుని, పునరుద్ధరణకు బలమైన పునాది వేసింది. ముఖ్యమంత్రి తరచూ సమీక్షించి అనేక సూచనలు చేసి, సంస్కరణలు చేపట్టిన ఫలితంగా 2024-25లో ఆదాయ వసూళ్లు రూ. 75,149 కోట్లకు చేరాయి. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ. 4,428 కోట్ల అధికం కాగా, 7.2% వృద్ధిరేటు నమోదైంది. ఈ వృద్ధి శాఖ పురోగతికి, ఆదాయం పెరుగుదలకు సంకేతంగా ప్రభుత్వవర్గాలు పేర్కొంటున్నాయి. జీఎస్టీ డిమాండ్ల మరియు రికవరీ విధానాల బలోపేతం, పన్ను చెల్లింపులలో మెరుగైన కంప్లయన్స్ సాధన, ఫేక్ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు నిరంతర తనిఖీలు చేపట్టడం పురోగతికి ముఖ్యమైన అంశాలుగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాజిటివ్ ట్రెండ్‌ను కొనసాగిస్తూ, వాణిజ్య పన్నుల శాఖ 2025-26 సంవత్సరానికి రూ. 89,368 కోట్లు ఆదాయ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇది ఈ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ఉన్న ఆత్మవిశ్వాసాన్ని మరియు సుదీర్ఘ కాలిక వృద్ధి సాధించే సంకల్పంగా ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి.



# సీఎంకు ఊర్వశీ రౌతేలా రిక్వెస్ట్

**మహా:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిక్వెస్ట్ చేస్తూ ట్వీట్ చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి గారు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో ఉన్న చెట్లు, అడవిని తొలగించే ప్రతిపాదనను పున:పరిశీలించాలని నేను వేడుకుంటున్నా. ఇది అభయారణ్యమే కాదు... మన నగరానికి జీవం పోసే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ" అంటూ ఆమె తన పోస్టులో రాసుకొచ్చారు. ఇక ఈ వ్యవహారంలో ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి పలువురు నటీనటులు విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్, నటి దియా మీర్జా, నటుడు జాన్ అబ్రహం, పలువురు తెలుగు హీరోహీరోయిన్లు కూడా ఈ విషయమై స్పందించారు.

# ఆ ఊళ్లో బాంబులు పెట్టాం.. ఎవరూ రావొద్దు..

## మావోయిస్టుల సంచలన లేఖ..ములుగు జిల్లాలో కలకలం



**ములుగు, మహా:** అక్కడ బాంబులు పెట్టాం ఎవరూ రావొద్దు.. ఇలాంటి హెచ్చరికలు సినిమాలోనో లేదంటే.. ఏ టెర్రరిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లోనో వినబడుతుంటాయి. తెలంగాణలోని ములుగు జిల్లాకు ఇలాంటి వార్నింగ్ ఇచ్చారు మావోయిస్టులు. ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం కర్రీగుట్ట చుట్టూ బాంబులు పెట్టమంటూ మంగళవారం సంచలన లేఖ విడుదల చేశారు మావోయిస్టులు. మావోయిస్టుల లేఖతో ములుగు జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం కర్రీగుట్ట చుట్టూ బాంబులు అమర్చామని.. కర్రీగుట్ట పరిసరాలకు ఎవరూ రావద్దని.. లేఖ విడుదల చేశారు మావోయిస్టులు. వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీ శాంత పేరుతో లేఖ విడుదల చేశారు మావోయిస్టులు. ఆపరేషన్ కగార్ దాడి నుంచి రక్షణ కోసమే కర్రీగుట్టపై బాంబులు అమర్చామని లేఖలో పేర్కొన్నారు మావోయిస్టులు. వేట కోసం, షికారు కోసం కర్రీగుట్ట దగ్గరకు వచ్చి ప్రాణాలు కోల్పోవద్దని హెచ్చరించారు. మావోయిస్టుల రక్షణ కోసం అమర్చిన బాంబులు తొక్కి అమాయక ప్రజలు చనిపోతున్నారని .. మరికొంతమంది గాయపడుతున్నారని.. పోలీసులు ప్రజలకు డబ్బులు ఇస్తూ.. మాయమాటలు చెప్పి ఇన్ఫార్మర్లుగా మార్చుకుంటున్నారని అన్నారు. పోలీసుల మాయమాటలు వలలో పడి కర్రీగుట్ట పైకి ప్రజలు ఎవరు రావద్దని లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు . మావోల హెచ్చరికతో పోలీసులు అలర్టయి బాంబుస్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు.

# కేటీఆర్ ను కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి

## ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

### అందుకే బీఆర్ఎస్ సర్కారు అవినీతిపై చర్యల్లేవు

### కేంద్రమంత్రి బండిసంజయ్




**మహా :** రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బలు (ప్రాణ మిత్రులు) గా మారారన్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారని సంజయ్ గుర్తు చేశారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటన్నారు. అందుకు ప్రతిఫలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారన్నారు. 6 గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సీయూ) భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే... పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని బీఆర్ఎస్ పై సంజయ్ ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైందని, ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారన్నారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారన్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరేనని సంజయ్ గుర్తు చేసారు. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు సహకరిస్తున్నది రేవంత్ రెడ్డి, కేటీఆర్ లే అని సంజయ్ పేర్కొన్నారు. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంచింది కేటీఆరే అని అన్నారు. తెలంగాణ ప్రజలు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు, అంతకుముందు జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించినా వారిలో మార్పు రాకపోగా బీజేపీని దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తుండటం సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలిసే బీజేపీపై బురదచల్లేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

**సిబిఐ విచారణకు సిద్ధమా...**

హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలని సంజయ్ డిమాండ్ చేశారు. కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన నరేంద్రమోదీ పాలన అని అన్నారు. అవినీతిపరులు, భూదోపిడీదారులపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయన్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? తేల్చుకోవాలన్నారు.

# పవన్‌కు ప్రధాని ఫోన్

## కుమారుడి ఆరోగ్యంపై ఆరా



**మహా :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోడీ ఆరా తీశారు. పవన్ కు ఫోన్ చేసిన ప్రధాని మోడీ కుమరుడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సింగపూర్ లోని ఓ స్కూల్ లో జరిగిన అగ్నిప్రమాదంలో మార్క్ గాయపడిన విషయం తెలిసిందే. కాలిన గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటన గురించి తెలిసిన వెంటనే మన్యం జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కు ప్రధాని ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై తెలుగు రాష్ట్రాల సీఎంలతో పాటు పలువురు ప్రముఖులు స్పందించి, మార్క్ ఆరోగ్యంపై ఆరా తీశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ మరికాసేపట్లో ప్రత్యేక విమానంలో వైజాగ్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. రాత్రి సోదరుడు చిరంజీవి, వదిన సురేఖలతో కలిసి సింగపూర్ బయల్దేరి వెళ్లారు.

**సీఎం రేవంత్ ఎమోషనల్ పోస్ట్**

సింగపూర్ లో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదంలో గాయపడ్డారన్న విషయం తెలియగానే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఘటనపై స్పందించారు. మార్క్ శంకర్ త్వరగా కోలువాలంటూ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి... శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్... సింగపూర్ లోని పాఠశాలలో జరిగిన ప్రమాదంలో గాయపడటం... దిగ్భ్రాంతికి గురి చేసింది. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. అని ట్వీట్ చేశారు.

**మార్క్ శంకర్ కు గాయాలపై చంద్రబాబు స్పందన**

మార్క్ శంకర్ కు గాయాలైన విషయం ఆందోళన కలిగించిందని ఏపీ సీఎం ఛంద్రబాబు అన్నారు. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మన్యం జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ కు ఫోన్ చేసిన చంద్రబాబు కుమారుడి ప్రమాద ఘటనపై అడిగి వివరాలను తెలుసుకున్నారు.

**వైఎస్ జగన్ స్పందన**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన ఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన బాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "సింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి తెలిసి నేను షాక్ అయ్యాను. అందులో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డాడని తెలిసింది. ఈ క్లిష్ట సమయంలో నా ఆలోచనలు ఆ కుటుంబంతోనే ఉంటాయి. మార్క్ శంకర్ త్వరగా, పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని జగన్ ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్**
**బాబు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు లోకేశ్ ట్వీట్**

మార్క్ శంకర్ ఘటనపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలుడు త్వరగా కోలుకోవాలని, ఈ కష్ట సమయంలో పవన్ కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు లోకేశ్ ట్వీట్ చేశారు. "సింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి విని షాక్ అయ్యాను. అందులో అన్న పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలు అయ్యాయని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. బాబు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఈ క్లిష్ట సమయంలో పవన్ కుటుంబానికి బలం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని మంత్రి లోకేశ్ రాసుకొచ్చారు.

**చిరంజీవి, కేటీఆర్ స్పందన**

సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడినట్టు తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. సింగపూర్ లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడినట్టు తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యానని కేటీఆర్ అన్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. ఈ ప్రమాదంపై మార్క్ శంకర్ పెదనాన్న చిరంజీవి స్పందించారు. 8 ఏళ్ల వయసు ఉన్న మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి బాగుందని తెలిపారు. కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయని వెల్లడించారు. మొదట ప్రమాద ఘటన గురించి తెలుసుకుని షాకయ్యామన్నారు.

**ఈ ప్రమాదం ఎంతో కలచివేసిందన్న రోజా**

సింగపూర్ ప్రమాదం, పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా స్పందించారు. "ఈ రోజు పవన్ కళ్యాణ్ గారి చిన్నబాబు మార్క్ శంకర్ ప్రమాద వార్త నా మనసును ఎంతో కలచివేసింది. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని, దీర్ఘాయుష్షు కలిగి ఆరోగ్యవంతుడై కుటుంబంతో కలిసి ఆనందంగా గడపాలని భగవంతుడ్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

**త్వరగా కోలుకోవాలన్న సీపీఐ నారాయణ**

స్కూల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ పవన్ కుమారుడు శంకర్ త్వరగా కోలుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

# బీజేపీ, రేవంత్ మైత్రి

## 400 ఎకరాల వెనుక భారీ కుంభకోణం

## రెండురోజుల్లో ఆధారాలు బయటపెడతా

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మహా :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన కామెంట్లు చేశారు. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలో జరిగిన మరో భారీ భూ కుంభకోణాన్ని బయటపెట్టనున్నట్టు కేటీఆర్ చెప్పారు. వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి, హెచ్‌సీయూ భూముల గురించి, ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల గురించి మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా ఆర్థిక విధానాల వల్ల దేశంలో నష్టం వాటిల్లిందని, దీనిపై మోదీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో నెగిటివ్ రాజకీయాలు నడుస్తున్నాయని, ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇది పార్టీ చరిత్రలో అతిపెద్ద సభ అవుతుందన్నారు. ఈసారి డిజిటల్ మెంబర్‌షిప్ ప్రవేశపెడుతున్నామని, అన్ని జిల్లాల కార్యాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా జిల్లాల్లో నెలకో కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.

అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్‌లో చాలా నష్టం వాటిల్లిందని కేటీఆర్ అన్నారు. అమెరికా దుందుడుకు నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్లో లక్షల కోట్లు నష్టపోయారని చెప్పుకొచ్చారు. దీనిపై మోదీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీని ప్రభావం తెలంగాణపై కూడా పడుతుందని, ఫార్మా ఎగుమతులు తగ్గి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని అన్నారు. తర్వాత దెబ్బ తెలంగాణపై పడబోతోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున ఫార్మా ఎగుమతులు ఉంటాయని గుర్తు చేసిన కేటీఆర్ వాటిపై ఎఫెక్ట్ ఉండబోతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ప్రతిపక్షాలు నెగిటివ్ రాజకీయాలు చేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల, మూసీ పునరుజ్జీవనం, హెచ్‌సీయూ విషయంలో బాధితులే తమ వద్దకు వచ్చారని చెప్పారు. ప్రతిపక్షాలపై ఏఐ వీడియోల పేరుతో కేసులు పెడుతున్నారని అన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ నివేదికలోనే అక్కడ జింకలు, నెమళ్లు ఉన్నాయని తేలిందని కేటీఆర్ గుర్తు చేశారు. జంతువులకు హాని చేసిన వారిపై కచ్చితంగా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

**ఒకరు చెప్పులు మోస్తే... ఇంకొకరు బ్యాగులు మోస్తరు**

రెండు జాతీయ పార్టీల అధినేతలు ఢిల్లీ పెద్దల చెప్పులు మోస్తారని కేటీఆర్ విమర్శించారు. "ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే.. ఇంకొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తారు" అని ఆయన ఎద్దేవా చేశారు. బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోతే కోర్టుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. సంజయ్ దత్, సల్మాన్ ఖాన్, సైఫ్ ఆలీ ఖాన్ లాంటి వాళ్లు జింకలను చంపితే జైలుకు వెళ్లారని, మరి ఇక్కడ జింకలను చంపిన వారిపై కేసులు పెట్టలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**రెండు రోజుల్లో భూ కుంభకోణం చెబుతా**

రాష్ట్రంలో జరుగుతున్న మరో భారీ భూ కుంభకోణాన్ని ఒకటి రెండు రోజుల్లో బయటపెడతానని కేటీఆర్ బాంబు పేల్చారు. హెచ్‌సీయూలో 400 ఎకరాలు మాత్రమే కాదని, దాని వెనుక వేల ఎకరాల భూముల వ్యవహారం ఉందని ఆరోపించారు. ఈ కుంభకోణంలో ఒక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని, అన్ని వివరాలు ప్రజలకు తెలియజేస్తానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు రేవంత్ రెడ్డి ఉమ్మడి ముఖ్యమంత్రి అని, రేవంత్ రెడ్డిని బండి సంజయ్ కాపాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

### శ్రీ ఊహకు కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం

నెలపాడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నిర్వహించిన కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం 2024కు కథా రచయిత్రి శ్రీ ఊహ రచించిన 'బల్కావ్' కథల సంపుటి ఎంపికైనదని తెలియ చేస్తున్నాము. ఈ పురస్కారం త్వరలో అందజేయపడుతుంది. పదివేల నగదును శాలువా మెమొంటోతో సత్కరించబడును.నెలపొడుపు సాహితీ సాంస్కృతిక వేదిక, నాగర్ కర్నూల్ . అధ్యక్షులు, కార్యదర్శి వనపట్ల సుబ్బయ్య వహీద్ ఖాన్ తెలియజేశారు 9492765358, 9441946909

### మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ గా జస్టిస్ షమీమ్ అక్తర్

**లోకాయుక్తగా రాజశేఖర్ రెడ్డి**

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర**

**హైదరాబాద్, మహా:** మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తల నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించారు. మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా రమాదేవి, కిషోర్ కుమార్‌లను నియమించారు. వీరి నియామకానికి ఈనెల 5న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కమిటీ ఈ పేర్లను సూచించగా గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి ప్రస్తుతం రేరా అప్పిలెట్ ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా బాధ్యతల్లో ఉన్నారు. షమీమ్ అక్తర్ ప్రభుత్వం నియమించిన ఎస్సీ వర్గీకరణ కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు.

# ఈ నెల 10 నుంచి రిజిస్ట్రేషన్‌లకు స్లాట్‌లు

## ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు

## చట్టసవరణ తో డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మహా :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (ఆర్.ఓ), మేడ్చల్ (ఆర్.ఓ), మహబూబ్ నగర్(ఆర్.ఓ), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రజలు నేరుగా "registration.telangana.gov.in" వెబ్‌సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు. స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.



**అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం**

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందిని నియమించడం జరిగిందని, దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట - సరూర్ నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేయడం జరిగిందని తెలిపారు.

**డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ**

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, డబుల్ రిజిస్ట్రేషన్ లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదేవిధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

### దస్తావేజులను స్వయంగా తయారు చేసుకోవచ్చు

**రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు పైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృధా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.**




## ప్రైవేటు విత్తన కంపెనీలను నియంత్రించాలి

**హైదరాబాద్, మహా:** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సీజీఆర్ భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్త ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రొ. పురుషోత్తమ్ రెడ్డి, మాజీ ఆర్టీఐ కమిషనర్ దిలీప్ రెడ్డి,పబ్లిక్ పాలసీ నిపుణులు డా.దొంతి నరసింహా రెడ్డి, సిజిఆర్ అధ్యక్షులు కె. లీలా లక్ష్మా రెడ్డి, సిజిఆర్ వ్యవస్థాపకులు కె. లక్ష్మా రెడ్డి , జాకోబ్ నెల్లితానం,రైతులు,విద్యార్థులు, ప్రొఫెసర్లు, మేధావులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముందు పలు అంశాలు ఉంచారు. దేశీయ విత్తనాలు మన వారసత్వం అవి మన ఆరోగ్యకరమైన జీవితానికి సుస్థిర మార్గాలని ప్రైవేట్ కంపెనీలు సరఫరా చేసే విత్తనాలను నియంత్రించే విత్తన చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చి అమలు చేయాలన్నారు.

## పేదవాడి కడుపునింపే సన్నబియ్యం పథకం

**మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంస**

**సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట భోజనం**



**నల్లగొండ, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకంలో భాగంగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెల్లరేషన్ కార్డ్ లబ్ధిదారుడు , దళిత వ్యక్తి , పట్ల జనార్ధన్ ఇంట్లో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేదవాళ్లకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక దళారులకు అమ్ముకుని ,మళ్ళీ సన్నబియ్యం కొనుక్కుని తినే పరిస్థితి ఉండేదన్నారు. గతంలో ఆ పథకం దళారులకు మాత్రమే మేలు చేసేదని ఆయన వివరించారు. పేదవాడు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం పేదవాళ్లకు మేలు చేసే ప్రభుత్వంగా పని చేస్తుందని ఆయన తెలిపారు. సన్నబియ్యం పథకాన్ని పక్క ప్రణాళికతో అమలు చేస్తున్న రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఉన్నతాధికారులను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ ఛైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , నకిరేకల్ నియోజకవర్గ నాయకులు , ఉరుమడ్ల గ్రామ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**కాంగ్రెస్‌తో నడిచేందుకు సిద్ధం.. ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

**మహా :** కులగణనను తప్పుదోవ పట్టించి రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు చేసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చేందుకు తాము సిద్ధమని ఆమె ప్రకటించారు. అసెంబ్లీలో జ్యోతిభాపూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ (యూపీఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని ఆమె ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా.. ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదని ఆమె విమర్శించారు. బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసిందని కవిత గుర్తు చేశారు. కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి తేవాలని ఆమె సూచించారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో తాము కూడా కలిసి వస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షలు చేద్దామని అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని కాంగ్రెస్ శ్రేణులు ఊదరగొట్టాయని.. కానీ ధర్నాకు ఆయన రాలేదని కవిత ఎద్దేవా చేశారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడారని కవిత విమర్శించారు. ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో మాట్లాడాలని హితవు పలికారు. ఏప్రిల్ 11లోగా రాష్ట్రంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని కవిత డిమాండ్ చేశారు. లేదంటే



రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. చట్టసభలో బిల్లులు ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. గవర్నర్ వద్దనే పెండింగ్ లో ఉన్నాయా... లేదా రాష్ట్రపతికి పంపించారా ? తెలపాలన్నారు. బిల్లులు ఆమోదం పొందిన తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారు. కానీ ఇప్పటి వరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లలేదన్నారు. బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డికి లాలూచి లేకుంటే ప్రధాని అపాయింట్ మెంట్ లభించేదని కవిత అన్నారు. బీజేపీని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని, దానికి బదులు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని ఎగతాళి చేశారు. కులగణన అధ్యయనం పూర్తి చేసే వరకు మనం మాట్లాడవద్దని స్వతంత్ర అధ్యయన సంస్థ హెచ్చరిక చెబుతోంది. మీరెవరు మాకు హెచ్చరిక చేయడానికి, చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టండని నిలదీశారు. ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలన్నారు. దేశంలో తరతరాలుగా వెనుకబడ్డ జాతులకు న్యాయం జరగాలని కాంక్షించిన వ్యక్తి పూలే అని, పూలే తనకు గురువు అని అంబేద్కర్ చెప్పారన్నారు. మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి పూలే అని, కులవివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ధైర్యంగా ముందుకే వెళ్తాము తప్పా... వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేసి సాధించామని, ఇది తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీఆర్ఎస్ పార్టీ విజయమని కవిత స్పష్టం చేశారు.

**ఏఐ అంటే ...**

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గురించి చేసిన వ్యాఖ్యలపై కవిత స్పందించారు. ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని దీని వల్ల రాష్ట్రానికి ప్రమాదం వాటిల్లుతుందన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత విమర్శించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, కానీ అనుమల ఇంటెలిజెన్స్‌తో ప్రమాదముందని ఎద్దేవా చేశారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ అని కవిత అన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ ను వాడి కులగణనను తప్పదోవ పట్టించి బీసీకు అన్యాయం చేస్తున్నారని కవిత ఆరోపించారు.

# సింగపూర్‌లో అగ్నిప్రమాదం

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలు
- ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

**మహా :** సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలయ్యాయి. మంగళవారం పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆయన చిన్న కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యయి. దీంతో అల్లూరి జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లారు. ఊపిరితిత్తుల్లోకి పొగ దూరడంతో మార్క్ శంకర్ అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. ప్రస్తుతం సింగపూర్‌లోని ఓ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు చికిత్స అందిస్తున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన జరిగింది. అయితే, ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగగా, సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని కాపాడి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రుల కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఏఐ..ఏఐ..ఏఐ కొట్టే దెబ్బలకు ప్రపంచమంతా కలవరపడుతోంది. ఎంట్రీ దశలోనే.. తెలంగాణ ప్రభుత్వం ఏఐ దెబ్బకు జాతీయస్థాయిలో అప్రతిష్టకు గురై మైండ్ బ్లాక్ కాగా.. ప్రపంచం కూడా అలాగే కలవరపడుతోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా అంతా ఏఐ మాయే. ప్రతి రంగంలోనూ ఇది విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ మానవ జీవితాలను మార్చివేస్తోంది. దీనివల్ల మానవాళికి ఎన్నో ఉపయోగాలు ఉన్నప్పటికీ.. అంతేమేర నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానవ స్థాయి కృత్రిమ మేధస్సుగా పిలిచే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ 2030 నాటికి వస్తుందని.. ఇది మానవాళిని శాశ్వతంగా నాశనం చేస్తుందని గూగుల్ డీప్‌మైండ్ కొత్త పరిశోధన అంచనా వేసింది. ఏజీఐ భారీ ప్రభావం దృష్ట్యా.. ఇది కూడా తీవ్రమైన హాని కలిగించే ప్రమాదం ఉందని తాము అంచనా వేస్తున్నట్లు పరిశోధకులు తెలిపారు. మానవాళిని నాశనం చేసే ప్రమాదాలు ఉన్నాయని ఈ పరిశోధనలో హెచ్చరించారు. అధునాతన ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను ఈ అధ్యయనం పలు కేటగిరీలుగా విభజించింది. డేటాను దుర్వినియోగం చేయడం, తప్పులు, తప్పుగా పొందుపరచడం, స్ట్రక్చరల్ రిస్క్‌లాంటి ముప్పులు ఉన్నాయని పేర్కొంది. డీప్‌మైండ్ సహ వ్యవస్థాపకుడు షేన్‌లెగ్ సహ రచయితగా ఉన్న ఈ అధ్యయనం.. మానవాళికి ఏ రకంగా హాని చేస్తుందన్న విషయాలను స్పష్టంగా చెప్పలేదు. అయితే.. ఏజీఐ ముప్పును తగ్గించడానికి గూగుల్, ఇతర ఏఐ కంపెనీలు తీసుకోవాల్సిన నివారణ చర్యలను సూచించింది.

- మహా ప్రత్యేకం




## మానవుల కంటే తెలివైన ఏజీఐ

మానవుల కంటే తెలివైన ఏజీఐ రాబోతోందని గత ఫిబ్రవరిలోనే డీప్‌మైండ్ సీఈవో డెమిస్ హస్సాబిస్ తెలిపాడు. రాబోయే ఐదు లేదా పదేళ్లలో ఇది ఉద్భవిస్తుందని పేర్కొన్నాడు. ఏజీఐ పర్యవేక్షణపై ఐక్యరాజ్యసమితి లాంటి సంస్థల తరపున ఆయన పోరాడుతున్నారు. ఏఐకి మరో ముందడుగే ఈ ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్. ఏఐ అనేది టాస్క్ స్పెసిఫిక్‌గా ఉండగా.. ఏజీఐ అనేది మానవ మేధస్సు మాదిరిగానే విస్తృత శ్రేణి పనులకు అన్వయించగల మేదస్సును కలిగి ఉండేలా లక్ష్యాలను పెట్టుకుంటుంది. ఏజీఐ అనేది మనుషుల్లానే.. విభిన్న డొమైన్‌లలో జ్ఞానాన్ని అర్థం చేసుకునే, నేర్చుకునే, అన్వయించగల సామర్థ్యం ఉన్న యంత్రం

### పదేళ్ళతో అంతా ఖతమంటున్న
## టాప్ సీఈవోలు

ప్రపంచంలోని టాప్ టెక్ లీడర్లు సైతం ఏఐ మానవాళిని అంతం చేస్తుందని నమ్ముతున్నారు. ఏఐ మానవాళిని నాశనం చేయగలదని ఆందోళన చెందుతున్నారు. యేల్ లో ఇటీవల జరిగిన సీఈఓల సదస్సులో 42 శాతం మంది సీఈఓలు ఏఐ రాబోయే కొన్ని ఏళ్లలో మానవాళి మనుగడకు ముప్పు కలిగిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచి 5 ఏళ్ల నుంచి 10 ఏళ్ల తర్వాత మానవాళిని నాశనం చేసే సామర్థ్యం ఏఐకి ఉందని నమ్ముతున్నట్లు సీఈవోల సదస్సుపై వెలువడిన సర్వే వెల్లడించింది. ఈ సర్వేలో వాల్‌మార్ట్, కోకా–కోలా, జిరాక్స్, జూమ్ వంటి బడా కంపెనీల సీఈవోలు 119 మంది పాల్గొన్నారు

# ఏఐతో... ప్రపంచం అంతం

## పదేళ్ళలో అంతా ఖతం

## మానవుని మేధస్సుని మించిన ఏజీఐ

## రోబోల కిడ్నాప్‌లు.. వేరే లెవెల్

అంతకంతకూ పెరుగుతున్న సాంకేతికతను చూసి సంతోషపడేలోపు మరోపక్క భయం కూడా వెంటాడుతోంది. ఎలాన్ మస్క్ సహా పలువురు టెక్ నిపుణులు ఏఐ మానవజాతి వినాశనానికి దారితీస్తుందని ఇప్పటికే సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే ఇది నిజమేనని అనిపిస్తోంది. ఇటీవల ఓ రోబో ఆత్మహత్య చేసుకున్న ఉదంతం తెగ వైరల్ అయింది. గత మరో రోబో చేసిన కిడ్నాప్ పని భయాందోళనలను రేకెత్తిస్తోంది. తన ఎస్కేప్ ప్లాన్‌లో భాగంగా షాంఘైలోని రోబోటిక్స్ కంపెనీ నుంచి ఓ రోబో తప్పించుకుంది. అంతటితో ఆగకుండా తనతో పాటు 12 పెద్ద రోబోలను సైతం కిడ్నాప్ చేసింది. ఈ వ్యవహారం అంతా షోరూమ్ లోపల ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డు అయింది. రాత్రిపూట రోబోలు అక్కడ నుంచి వెళ్లిపోవడం అందులో క్లియర్‌గా కనిపించింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఏఐ ఆధారంగా పనిచేసే ఎర్బాయి అనే చిన్ని రోబో షోరూమ్‌లోని ఇతర రోబోలతో సంభాషించింది. 'మీరు ఓవర్ టైం పని చేస్తున్నారా?' అని ఎర్బాయి మిగతా వాటిని అడిగింది. 'నేను ఈ పని భారం నుంచి బయటపడలేను' అని మిగిలిన వాటిలో ఒకటి బదులిచ్చింది. 'అందుకే మీరు ఇంటికి వెళ్లడం లేదా?' అని చిట్టి రోబో మరోసారి ప్రశ్నిస్తుంది. దానికి ఇతర రోబో సమాధానం ఇస్తూ 'నాకు ఇల్లు లేదు' అని చెబుతుంది. ఆ సమాధానానికి బదులిస్తూ 'అయితే నాతో రండి' అని ఎర్బాయి సూచించింది. పెద్ద రోబోలను వాటి వర్క్‌స్టేషన్‌లను విడిచిపెట్టి షోరూమ్ నుంచి బయటికి తీసుకువెళుతుంది. వెంటనే అవి చిట్టి రోబోను అనుసరించడం ప్రారంభించాయి. ఈ ఘటనపై ఎర్బాయిని తయారుచేసిన హాంగ్‌జౌ కంపెనీ ప్రతినిధి షాక్ కు గురయ్యారు. ఇతర రోబోట్‌లను నిర్మించిన షాంఘై కంపెనీ కూడా తమ రోబోలను ఫారెన్ రోబో కిడ్నాప్ చేసినట్లు పేర్కొంది

## ఏఐతో 20 శాతం ప్రపంచం అంతం- ఎలన్ మస్క్

ఏఐతో 20 శాతం మానవ జనాభా తుడిచిపెట్టుకుపోతుందని ఎలాన్ మస్క్ జోస్యం చెప్పారు. ఏఐ టెక్నాలజీతో అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ అందులో అనేక లోపాలు కూడా ఉన్నాయని ఎలాన్ మస్క్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ మానవాళిని అంతం చేసే అవకాశం ఉందని తాను నమ్ముతున్నానని ఎలాన్ మస్క్ వెల్లడించారు. దాదాపు 10 నుంచి 20 శాతం జనాభా ఏఐ కారణంగా అంతమయ్యే ప్రమాదం ఉందని ఆయన బాంబుపేల్చారు.



## చికిత్సల్లో ఏఐ కీలక పాత్ర

ఎన్నో జటిలమైన, క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు చూపుతూ సాంకేతిక విప్లవమై పరిఢవిల్లుతున్న కృత్రిమ మేధ(ఏఐ) విస్తృతమై... జన బాహుళ్యానికి మరింత చేరువ కావాలన్న ఆకాంక్షలు బలమైన సంకల్పంగా మారుతున్నాయి. క్యాన్సర్, అల్జీమర్స్, పార్కిన్‌సన్ వంటి కొన్ని వ్యాధుల నిర్ధారణ, చికిత్సల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. 100 ఏళ్లకు పైగా జీవించవచ్చనే విశ్వాసాన్ని కల్పిస్తోంది.

## తెలంగాణ ప్రభుత్వాన్ని వణికించిన ఏఐ

హెచ్ సీయూ భూములను ప్రభుత్వం లాక్కున్నట్లుగా.. పర్యావరణ విధ్వంసం చేసి వన్యప్రాణులకు నష్టం చేసినట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ ద్వారా ఏఐ ఫేక్ వీడియోలు, ఫోటోలతో కృత్రిమంగా వివాదం సృష్టించడం సీఎం రేవంత్ రెడ్డికి ఆగ్రహం తెప్పించింది. గతంలో ప్రభుత్వాలు కంచగచ్చిబౌలి భూములను పలు సంస్థలకు కేటాయించినప్పుడు లేని వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు ఈ ధఫా ఏఐ కారణంగా తలెత్తాయని రేవంత్ రెడ్డి సమీక్షలో వెల్లడైంది. నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల సెలబ్రేటీలు, కేంద్ర మంత్రులు వంటి వారు కూడా ఏఐ ఫేక్ కంటెంట్ నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని నివేదించారు. కంచగచ్చిబౌలిలో గత పాతికేళ్ళుగా అనేక భారీనిర్మాణాలు జరిగాయి. హైదరాబాద్ నగరంలో అదో కీలకప్రాంతం. ఇపుడు భూముల వివాదంలో ప్రభుత్వ వైఖరిని తప్పబట్టేలా ఉద్యమాన్ని రాజేయడంలో ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా ఏఐ కంటెంట్ ను అయుధంగా వాడారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసినట్లుగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదాయం కోసం ప్రభుత్వ భూముల విక్రయానికి సిద్ధపడింది. అప్పుడు లేని ఉద్యమాలు ఇప్పుడెలా పుట్టుకొచ్చాయన్నది చర్చనీయాంశమైంది. ఏఐ కంటెంట్ తో జాతీయస్థాయి సెలబ్రిటీలు, సినిమాస్టార్లు, సెంట్రల్ మినిస్లర్టు కూడా బోల్తా పడ్డారు. దేశ రక్షణ అంశాల్లో ఇలా బోల్తా పడితే.. ప్రపంచయుద్ధాలు తప్పవన్న ఆందోళన ప్రభుత్వవర్గాల్లో వ్యక్తమవుతోంది.

పంచాయతీ ఉద్యోగులు, హెల్పర్లకు

## జీతాలు వెంటనే చెల్లించాలి



**డోర్నకల్, మహా:** గత ఆరు నెలల నుండి గ్రామపంచాయతీ ఉద్యోగులు, హెల్పర్లకు జీతాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, వాటిని వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మరిపెడ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె జానీమియా, అలవాల యాదగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీఓ సోమ్లా నాయక్ కు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బడ్జెట్ కేటాయింపులు చేసి గ్రీన్ కార్డు ద్వారా ఉద్యోగులకు వేతనాలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు పాత పద్ధతి విధానాన్ని కొనసాగించాలన్నారు. కార్మికుడు చనిపోతే ఆయన స్థానంలో వాళ్ళ కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. చనిపోయిన ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి ఎక్స్ గ్రేషియా కింద రూ,20 లక్షలను అందించాలని కోరారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ,5 లక్షలను ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, యాకుబ్, సిహెచ్ శ్రీనివాస్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం

- ప్రజల అభ్యున్నతే నా లక్ష్యం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్సీ బొడిగె శోభతో కలిసి కొడిమ్యాలలో రోడ్డు పనులను ప్రారంభించిన బండి సంజయ్
- రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



**కరీంనగర్, మహా:** రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలంసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈరోజు కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి కేంద్ర మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతోపాటు కొడిమ్యాల మండల కేంద్రంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. వీటిలో 23 లక్షల 50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే. అట్లాగే 2 కోట్ల 59 లక్షల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నిర్మించిన సీసీ రోడ్లను, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం, బొడిగె శోభతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ''కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తా''అని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడికి

## ఆత్మీయ అభినందన వీడ్కోలు



**డోర్నకల్, మహా:** మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలోని ఊరి పక్క తండా పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు గంగాధర కృష్ణ మోహన్ రావు అభినందన ఆత్మీయ వీడ్కోలు సభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనపర్ల రాజశేఖర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి అనితాదేవి మాట్లాడుతూ మోహన్ రావు మంచి సమయపాలన పాటించి నిబద్ధతతో పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు.ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని...వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన మోహన్ రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దోమల లింగన్న జడ్పీహెచ్ఎస్ గుండెపుడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు గుగులోత్ నామ,నివేదిత, మాధవి, మురళి,సిఆర్పి హుస్సేన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో చలివేంద్రం ఏర్పాటు



**డోర్నకల్,మహా:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడ గ్రామానికి చెందిన పెండెం యాకయ్య తాత పెండెం లక్ష్మయ్య జ్ఞాపకార్థం మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవ కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన పెండెం యాకయ్యను అభినందించారు. అనంతరం పెండెం యాకయ్య మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చే అవకాశం తమకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహా కోఆర్డినేటర్ జుజ్జూరి వాణి, దోనికేన ఉపేంద్ర, గ్రామపెద్దలు లక్ష్మయ్య, గ్రూప్ లీడర్లు ఉప్పల భారతమ్మ, జినక పద్మ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కు ధన్యవాదాలు తెలిపిన బల్దియా ఎలక్ట్రికల్ సిబ్బంది

జీతాలు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగులు



**వరంగల్, మహా:** బల్దియా లో ఎలక్ట్రికల్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఇటీవల వారికి జీతాలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బల్దియా కు చెందిన ఎలక్ట్రికల్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి ప్రధాన కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ లో సుధీర్ఘ కాలం గా వీధి దీపాల కార్మికులు గా సేవలు అందిస్తున్నామని వేతనాలు పెంచాలని కోరుతూ మంత్రి వర్యులు కొండా సురేఖ తో పాటు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ను కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఈ నేపథ్యం లో వేతనాల పెంపుకు మేయర్ చొరవతో పాటు ఇందుకు సహకరించిన మంత్రి వర్యులు తో పాటు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మరో ఉత్సవానికి అయోధ్య ముస్తాబు

## మేలో మరిన్ని విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ

**మహా :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామాలయం మరో ఉత్సవానికి సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమం మే నెలలో జరగనున్నదని తెలుస్తోంది. 2024, జనవరి 22న జరిగిన బాలరాముని ప్రాణప్రతిష్ఠ తరువాత ఇప్పుడు మందిర నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. మే నెలలో ఆలయంలోని మరికొన్ని విగ్రహాల ప్రతిష్ఠాపన జరగనుంది. రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారులు త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం మందిర నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి .ఈ పనులు 2025 చివరి నాటికి పూర్తి కావచ్చని అంచనా. మే నెలలో అయోధ్యలో జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమంతో దేశవ్యాప్తంగా అయోధ్యపైకి మరోమారు అందరి దృష్టి మరలనుంది. 2024, జనవరి 22న రామాలయంలోని గర్భగుడిలో బాలరాముణ్ణి ప్రతిష్ఠింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో పాటు దాదాపు 7,000 మంది ప్రముఖులు పాల్గొన్నారు. రామ మందిరం మూడు అంతస్తులతో నిర్మితమవుతోంది. ప్రస్తుతం గ్రౌండ్




ఫ్లోర్ పూర్తయింది. మిగిలిన అంతస్తులతో పాటు శిఖర నిర్మాణం కొనసాగుతోంది. ఇవి కొనసాగుతుండగానే మే నెలలో ఆలయ సముదాయంలోని ఇతర దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన జరగనుంది. దశావతారం, శేషావతారం, నిషాదరాజు, శబరి, అహల్య, తులసీదాస్ తదితర మహనీయులకు సంబంధించిన 18 నూతన మందిరాల నిర్మాణం కొనసాగుతున్నదని ట్రస్ట్ పేర్కొంది. మే నెలలో జరిగే కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు అయోధ్యకు తరలివస్తారని ట్రస్ట్ భావిస్తోంది. *రామాలయంలో బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించిన అనంతరం ఆలయానికి రోజుకు సగటున లక్షమంది వరకూ భక్తులు వస్తున్నారు. కాగా మే నెలలో జరిగే విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకావచ్చిన సమాచారం. ఈ కార్యక్రమం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, తాత్కాలిక టెంట్ సిటీలను సిద్ధం చేస్తోంది.

## గంజాయి క్రయ విక్రయాలకు పాల్పడుతున్న యువకుల అరెస్టు




**హన్మకొండ, మహా:** గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగోలు చేసి సేవించిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వివరాల్లోకి వెళ్తే..**

ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ.. ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాల పల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ(25), కోటగిరి రోహిత్(25) లు సులభంగా డబ్బు సంపాదించానికున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద నిందితులు అర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగోలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున తన వద్ద వున్న గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన పక్కా సమాచారంతో మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితుడిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విక్రయించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి,ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో ఉన్నారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, అడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టేబుల్ అనిల్, సతీష్, కిరణ్ లను ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

ఉచిత వైద్య కంటి శిబిరంకు

# భారీ స్పందన



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సోమ, మంగళవారాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం కు భారీ స్పందన లభించింది. మాజీ స్పీకర్ శ్రీపాదరావు 26వ వర్ధంతి పురస్కరించుకుని దుదిల్ల శ్రీపాదరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్కు చెందిన పుష్పగిరి హాస్పిటల్ సహకారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహాయంతో కాటారం సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి రెండు రోజులు పెద్ద ఎత్తున కంటి సమస్యలతో బాధపడుతున్న బాధితులకు భారీ ఊరట లభించింది. రెండు రోజులు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 2041 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కాటరాక్ట్ శస్త్ర చికిత్సలు 953 మందికి, 556 మందికి కంటి చూపు సక్రమంగా కనిపించేందుకు అద్దాలు ఇచ్చేందుకు గుర్తించారు. 532 మంది సాధారణ సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. 13 వ తేదీన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శ్రీపాదరావు ట్రస్ట్ ద్వారా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దెళ్ళ శ్రీధర్ బాబు 556 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది



**డోర్నకల్ ,మహా:** డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం లో నీలుకుర్తి గ్రామపంచాయతీ నందు జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాలు గ్రామంలో హోరెత్తాయి. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయా మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ రాజ్యంలో రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మి, ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అని.. అంతేకాకుండా దేశ స్వతంత్రం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలైన నరేంద్ర మోడీ అమిత్ షా లు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక మైనటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యుగంధర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ గాదెగాని నరేష్ గౌడ్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌతం, పరకల్ జాల్ తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు కొండయ్య, మండల నాయకులు అబ్జల్, శ్రీ పాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మనోహర్, సత్యం, శ్రీను, గ్రామ సీనియర్ నాయకులు పొన్నం సోమయ్య, మైసయ్య, బిక్షం ,యువజన నాయకులు వెంకన్న ,కిషోర్, సందీప్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**ఇబ్రహీంపట్నం, మహా:** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు. ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ యువ వికాసం పథకం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటే సరిపోతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడగించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయములలో ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనీ కలెక్టర్ తెలిపారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పిడి, డిఆర్డిఏ, ఈడి, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు నోడల్ అధికారులుగా ఉన్నారని, బ్యాంక్ మేనేజర్లు ఈ కార్యక్రమం పై ఒరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అంగన్వాడి కేంద్రాలలో

## పోషణ పక్వాడా వారోత్సవాలు



**కాటారం , మహా :** మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం నుండి పోషణ పక్వాడలో కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పలు కార్యక్రమాలలో అవగాహన కల్పిస్తున్నారు. గర్భవతుల యొక్క బరువు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను, రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారపు అలవాట్లు కుటుంబ సభ్యులతో చర్చించడం, భర్త కు అవగాహన కల్పించడం కల్పించారు. రెండు సంవత్సరంలోపు పిల్లలకు 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని ఆ వయసులో పిల్లలకు ఏది నేర్పించిన త్వరగా వస్తుందని తల్లిదండ్రులకు సూచించారు. గంగారం సెక్టార్ లోని కేంద్రాల్లో, కాటారం పంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు

**ఆదిలాబాద్, మహా :** సీయం రేవంత్ రెడ్డి , టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షినటరాజన్ ఆదేశాలతో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి సూచనలతో ఆదిలాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా జైబాపు, జైభీం ,జై సంవిధాన్ నినాదాలతో పల్లెలు మార్మోగుతున్నాయి. ఆయా మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కంది శ్రీనివాస రెడ్డి అభిమానులు నియోజకవర్గంల లోని అన్నమండలాలు గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేపట్టారు. ఇంటింటికి జైబాపు, జైభీం ,జై సంవిధాన్ నినాదాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. నేడు అదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని అంకోలి, చించుఘాట్ , లాండసాంగ్వి ,చాందా (టి),అర్లి(బి), రాంపూర్ ,పొచ్చెర, అంకాపూర్ , లోకారి, శివఘాట్ ,భోరజ్ మండలం మాండగడ, గిమ్మ ,జైనథ్ మండలం కాప్రి, సాత్నాల మండలం సుందరగిరి, బేల మండలం బెదోడ , సిర్సన్న గ్రామాలలో నాయకులు పాద యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా ప్రయాణికులకు గాయాలు

క్షతగాత్రులను ఎంజీఎం కు తరలించిన పోలీసులు




**హన్మకొండ, మహా:** హనుమకొండ జిల్లా చింతగట్టు ఓ ఆర్ ఆర్ రోడ్డు బ్రిడ్జి వద్ద అదిలాబాద్ బస్ డిపోకు చెందిన TS 09 Z 8057 లహరి ఏసీ బస్ అదిలాబాద్ నుండి బయలుదేరి ఒంగోల్ కు వెళ్ళి, ఒంగోల్ నుండి తిరిగి ప్రయాణికులతో తేదీ: 07.04.2025 రోజున సాయంత్రం 4.30 గంటలకు బయలు దేరి అదిలాబాద్ కు వెళుతుండగా తేదీ: 08.04.2025 మంగళవారం తెల్లవారుజామున హనుమకొండ బస్ స్టాండ్ కు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని అక్కడి నుండి అదిలాబాద్ కు కరీంనగర్ మీదుగా వెళుతుండగా సమయం అందాదా ఉదయం 3.30 గంటలకు హనుమకొండ లోని చింతగట్టు ఓ ఆర్ ఆర్ బ్రిడ్జ్ వద్దకు వెళ్ళగానే అదే సమయంలో బ్రిడ్జ్ వద్ద మోటార్ గ్రేడర్ వెహికిల్ నెం. MP 39 H 2275 గల దానిని నడుపు డ్రైవర్ వినోద్ సింగ్ తండ్రి పేరు గోవింద్ సింగ్, నివాసం రిడోలి, భింద్ జిల్లా, మధ్యప్రదేశ్ అను అతడు మోటార్ గ్రేడర్ వెహికిల్ ను ఓఆర్ ఆర్ వైపు వెళ్ళి ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా, ఇండికేటర్ లైట్స్ వేయకుండా ఒక్కసారిగా రోడ్డు పైకి రివర్స్ తీస్తూ రాగా వెంటనే బస్ డ్రైవర్ బ్రేకులు వెయ్యగా మోటార్ గ్రేడర్ వెహికిల్ డ్రైవర్ వెనుకకు చూసుకోకుండా వచ్చి బస్ కు ముందు టైరును ఢీకొట్టగా బస్ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొని బోర్ల పడగా బస్ లో ఉన్న ప్రయాణికులకు 1) బతుల వెంకటేశ్, 2) గంపల శ్రీకాంత్, 3) ఎండి జాకీర్ హుస్సైన్, 4) వోజ్జ కోటేశ్వర రావ్, 5) SK. మోజీ, 6) కళ్ళెం రత్న రాజు కు తీవ్ర గాయాలయ్యాయి. రెండవ బస్ డ్రైవర్ అయిన 7) మారంపెల్లి సుభాష్ చంద్ర కూడా గాయాలు కాగా బస్ బోల్తా పడగా బస్ కూడా పూర్తిగా డ్యామేజ్ అయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలో భాగంగా క్షతగాత్రులను హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఈ సందర్భంగా జాగ్రత్తగా నడిపిన మోటార్ గ్రేడర్ వెహికిల్ డ్రైవర్ వినోద్ సింగ్ పై కెయూ సి పోలీస్ స్టేషన్ ఎస్సై పోగుల శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరణ




**ఇబ్రహీంపట్నం, మహా:** ఆమనగల్ మండల కేంద్రంలో, న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు. హైదరాబాదులో న్యాయవాది మహమ్మద్ ముజ్తబా అలీ పై ఆదివారం జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో కోర్టు విధులను న్యాయవాదులు బహిష్కరించారు. గత రెండు రోజుల కింద హైదరాబాదులోని న్యాయవాదిపై ఆగంతకులు విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వెంటనే విచారణ చేపట్టి నిందితులకు తగిన శిక్ష విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆమనగల్ బారసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ఆవరణలో న్యాయవాదులంతా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ... న్యాయవాదులపై దాడులు సరికావుఅన్నారు. ప్రభుత్వం వెంటనే అడ్వకేట్స్ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, బండెల సుధాకర్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడ సంస్కృతిక కార్యదర్శి శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, న్యాయవాదులు గణేష్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్, శిరీష్, సర్దార్ నాయక్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను

ప్రారంభించిన తాసిల్దార్ మంగ

**హుజూర్ నగర్,మహా:** మఠంపల్లి మండలంలోని హుజూర్నగర్ బైపాస్ రోడ్డు పక్కన సొసైటీ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ని తాసిల్దార్ మంగ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య , వైస్ చైర్మన్ బాబు నాయక్ అగ్రికల్చర్ ఏ ఒ శ్రీనివాస్ ఎన్డీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు , సీఈఓ తిరుపతయ్య , ఏఈఓ లు శ్రావ్య, సునీత, దివ్య, సతీష్ సామిల్ ఫీల్డ్ ఆఫీసర్ జాన్ మిల్టన్ నరసింహ రావు నాగరాజు భరత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రా యోజనకు పదేళ్లు.. రూ.20 లక్షల వరకు ఈజీ లోన్స్





ప్రధాన మంత్రి ముద్రా యోజన (పీఎమ్ఎమ్వై) పథకం ఈ రోజుకు (ఏప్రిల్ 8) పదేళ్లను పూర్తిచేసుకుంది. 2015 ఏప్రిల్ 8న ఈ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి.. భారతదేశం అంతటా 52 కోట్లకు పైగా లబ్ధిదారులకు రూ. 33 లక్షల కోట్లకు పైగా పూచీకత్తు లేని రుణాలను పంపిణీ చేసింది. పీఎమ్ఎమ్వైస్కీన్ పదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, ముద్రా యోజన పథకం ఎంతో మందికి.. వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించింది. ఈ పథకం ద్వారా మేలుపొందిన కొంతమందితో మాట్లాడాను. వారి ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం.. అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

**ప్రధాన మంత్రి ముద్రా యోజన (PMMY) పథకం**

వ్యాపారాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం.. ఎంతోమంది ఎగడానికి ఆర్థికంగా ఉపయోగపడింది. గతంలో ఈ స్కీమ్ ద్వారా రూ. 10 లక్షలు లోన్ ఇచ్చేవారు. అయితే 202425 కేంద్ర బడ్జెట్‌లో పరిమితిని రూ. 20 లక్షలకు పెంచారు. ఈ పథకం నాలుగు రకాలుగా ఉంటుంది. అవి శిశు, కిషోర్, తరుణ్, తరుణ్ ప్లస్.

**శిశు:** చిన్న వ్యాపారాలను ప్రారంభించాలనుకునే వారికి రూ. 50000 వరకు లోన్ అందిస్తారు.

**కిషోర్:** వ్యాపారంలో కొంత స్థిరపడిన తరువాత.. దానిని మరికొంత విస్తరించుకోవడానికి రూ. 50వేలు నుంచి రూ. 5 లక్షల వరకు లోన్ లభిస్తుంది.

**తరుణ్ & తరుణ్ ప్లస్:** వ్యాపారాలను మరింత విస్తరించాలనుకునేవారికి రూ. 5 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు లోన్ లభిస్తుంది.

# చమురు ధరలు తగ్గాయ్.. కానీ ఏం లాభం!



ప్రపంచ ముడి చమురు ధరలు ఇటీవలి కాలంలో తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ 2025 ప్రారంభంలో బ్యారెల్‌కు 70 డాలర్ల దిగువకు పడిపోయింది. ఇది 2021 డిసెంబర్ తర్వాత కనిష్ట స్థాయికి చేరింది. ముడి చమురు అవసరాల్లో 87 శాతానికి పైగా దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు ఈ తగ్గుదల సైద్ధాంతికంగా ఇంధన ధరలను సైతం తగ్గించాలి. కానీ అందుకు భిన్నంగా తాజాగా పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడ్ తగ్గుదల కనిపిస్తున్నా ఏప్రిల్ 7, 2025 నాటికి ఢిల్లీలో పెట్రోల్ లీటరుకు రూ.94.77, డీజిల్ లీటరుకు రూ.87.67 వద్దే కొనసాగుతుంది. మార్చి నుంచి ఇదే ధరలు అమలవుతున్నాయి. 2024 నుంచి ముడి చమురు ధరలు 20 శాతానికి పైగా పడిపోయినప్పటికీ ఇంధన ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. పైగా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 చొప్పున కేంద్రం సోమవారం పెంచుతున్నట్లు తెలిపింది. ప్రపంచ చమురు ధరలలో కొనసాగుతున్న హెచ్చుతగ్గులు, ట్రంప్ సుంకాల మధ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు.


**క్రూడ్ డిమాండ్ అంచనాలు సవరణ**

అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 2024 మధ్య నుంచి తగ్గుముఖం పట్టాయి. అమెరికా, చైనా వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఆర్థిక వృద్ధి మందగించడంపై నెలకొన్న ఆందోళనలు డిమాండ్ అంచనాలను దెబ్బతీశాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్) ఇటీవల 2024, 2025 సంవత్సరాలకు చమురు డిమాండ్ వృద్ధి అంచనాను రోజుకు 2.11 మిలియన్ బ్యారెల్స్ నుంచి 2.03 మిలియన్లకు సవరించింది. ఇది బలహీనమైన ప్రపంచ వినియోగాన్ని ప్రతిబింబిస్తుంది. అదనంగా యునైటెడ్ స్టేట్స్ వంటి ఒపెక్ యేతర ఉత్పత్తిదారుల నుంచి బలమైన సరఫరా, చైనా వంటి మార్కెట్లలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరగడం క్రూడ్ ధరలు మరింత తగ్గేలా చేశాయి. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ (పీపీఏసీ) ప్రకారం, సెప్టెంబర్ 2024 నాటికి దుబాయ్, ఒమన్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 71 డాలర్లకు పడిపోయింది. రాయిటర్స్ డేటా ప్రకారం, 2025 ప్రారంభంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 76.58 డాలర్ల వద్ద, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) ప్రకారం జనవరి చివరి నాటికి బ్యారెల్ 72.62 డాలర్ల వద్ద స్థిరపడింది. 2024 సెప్టెంబరులో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోతల తరువాత హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ ముడి చమురు ధరలు 2025 ప్రారంభం నుంచి 14.94% పడిపోయాయి. 20052010 మధ్య కాలంలో ముడిచమురు ధరలు అధికంగా ఉన్న సమయంలో ఇంధన ధరలను కట్టడి చేసేందుకు ఓఎంసీలకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. దాంతో ప్రభుత్వం చమురు బాండ్లను జారీ చేసింది. అందుకు వెచ్చించిన సుమారు రూ.1.3 లక్షల కోట్లు 202526 నాటికి తిరిగి చెల్లించాల్సి ఉంది.

## భారీ పన్నుల వ్యవస్థ

భారతదేశంలో ఇంధన ధరలు క్రూడాయిల్ క్షీణతకు అనుగుణంగా ఉండకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న భారీ పన్నుల వ్యవస్థ అని నిపుణులు చెబుతున్నారు. దేశంలో రిటైల్ ఇంధన ధరలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) నిర్ణయించిన బేస్ ధర, ఎక్సైజ్ సుంకం, విలువ ఆధారిత పన్ను (వ్యాట్), డీలర్ కమిషన్లపై ఇంధన ధరలు ఉంటాయి. ఇంధనం రిటైల్ ధరలో పన్నులే సుమారు 50-60% వాటాను కలిగి ఉంటాయి. దాంతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ వినియోగదారులకు పెద్దగా ఫలితం లేకుండా పోతుంది.

# టయోటా హైరైడర్ ఇప్పుడు సరికొత్త ఫీచర్లతో: ధర ఎంతంటే?




ఇండియన్ మార్కెట్లో ఇప్పటికే అమ్మకానికి ఉన్న టయోటా క్రూయిజర్ హైరైడర్.. ఇప్పుడు మరికొన్ని కొత్త ఫీచర్లతో దేశీయ విఫణిలో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని టయోటా కిర్లోస్కర్ మోటర్స్ వెల్లడించింది. సరికొత్త టయోటా క్రూయిజర్ హైరైడర్ ఇప్పుడు.. ఆరు ఎయిర్‌బ్యాగ్స్ పొందుతుంది. ఈ సేఫ్టీ ఫీచర్ అన్ని వేరియంట్లలోనూ అందుబాటులో ఉందని కంపెనీ స్పష్టం చేసింది. అంతే కాకుండా ఏడబ్ల్యూడీ వేరియంట్‌లో 5 స్పీడ్ మ్యాన్యువల్ గేర్‌బాక్స్ స్థానంలో 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, నిర్దిష్ట వేరియంట్స్‌లో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ ప్రవేశపెట్టినట్లు వివరించింది. కొత్త ఫీచర్లతో ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన కొత్త టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ప్రారంభ ధర రూ. 11.34 లక్షలు (ఎక్స్ షోరూమ్). అయితే ఈ కొత్త కారు డిజైన్, ఫీచర్స్, ఇంజిన్ ఆప్షన్లలో ఎటువంటి మార్పులు లేదు. కాబట్టి ఈ కారు అదే పనితీరును అందిస్తుందని తెలుస్తోంది.

# దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ లైఫ్ స్టయిల్ తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే..



**న్యూఢిల్లీ:** ఆయన రూ. 33,500 కోట్లకు అధిపతి.. వ్యక్తిగత ఐలాండ్, రూ. 100 కోట్లకుపైగా విలువైన కార్లు ఆయన సొంతం.. ఆయన మరెవరో కాదు.. దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్. ఆయన నేడు (మంగళవారం) తన రెండు రోజుల పర్యటన సందర్భంగా భారత్‌కు చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. రూ. 33,500 కోట్ల విలువైన ఆస్తి కలిగిన ఆయన విలాసవంతమైన జీవనశైలి, వ్యక్తిగత అభిరుచులు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఏప్రిల్ 8న ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై, పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ఏప్రిల్ 9న ముంబైలో జరిగే వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొని, అక్కడి నుంచి ఆయన తిరిగి దుబాయ్ వెళ్లనున్నారు.

**షేక్ హమ్దాన్ ఆస్తి వివరాలు**

షేక్ హమ్దాన్ వ్యక్తిగత సంపద సుమారు 4 బిలియన్ డాలర్లు (రూ. 33,500 కోట్లు) ఇది ఆయన కుటుంబ ఆస్తిలో భాగంగా కాకుండా వ్యక్తిగత పెట్టుబడులు, వ్యాపారాల నుండి ఆర్జించినది.

**రియల్ ఎస్టేట్**

ఆయనకు దుబాయ్‌లోని అత్యంత విలాసవంతమైన ప్రాంతాల్లో అత్యంత ఖరీదైన ఆస్తులు ఉన్నాయి. జాబీల్ ప్యాలెస్, బుర్జ్ ఖలీఫా సమీపంలోని ఆధునిక రెసిడెన్షియల్ యూనిట్లు ఉన్నాయి.

**ప్రైవేట్ ఐలాండ్**

షేక్ హమ్దాన్‌కు పర్షియన్ గల్ఫ్‌లోని ఒక ప్రైవేట్ ద్వీపం ఉంది. దీని పేరు సిర్ బానీ యాస్. దీనిని ఆయన విశ్రాంతి తీసుకునేందుకు, సాహస క్రీడలకు వినియోగిస్తారు.

**ఖరీదైన వాహనాలు**


ఆయన వద్ద రూ. 100 కోట్లకు పైగా విలువైన లగ్జరీ కార్ల కలెక్షన్ ఉంది. ఇందులో బుగాటీ వెయిరాన్, లంబోర్ఘిని వెనెనో, మెర్సిడెస్‌బెంజ్ ఎస్ఎల్ఆర్ లాంటి ఖరీదైన కార్లు ఉన్నాయి.

**ప్రైవేట్ జెట్‌లు**

షేక్ హమ్దాన్ వద్ద బోయింగ్ 747400, ఎయిర్‌బస్ ఏ320 లాంటి అత్యాధునిక ప్రైవేట్ జెట్‌లు ఉన్నాయి. వీటిని ఆయన అధికారిక, వ్యక్తిగత పర్యటనల కోసం వినియోగిస్తుంటారు.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# అమెరికాలో తానా స్కామ్.. విరాళాల మోసంపై దర్యాప్తు!




**ఢిల్లీ:** అమెరికాలో విరాళాల పేరుతో జరిగిన మోసంలో తానా పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. విరాళాల పేరుతో కంపెనీల నిధుల స్వాహా జరగడంతో ఎఫ్ బీఐ రంగంలోకి దిగింది. గత ఐదేళ్లుగా విరాళాల పేరు చెప్పి ఫ్యానీమే, యాపిల్ కంపెనీ నిధులు స్వాహా చేశారని, తెలుగు ఉద్యోగులు తానాతో కుమ్మక్కైనట్లు ఈ అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. దీనికి గాను సుమారు 700 మంది ఉద్యోగులపై వేటు పడింది. తొలగించిన ఉద్యోగుల్లో తానా ఉపాధ్యాక్షుడు ఉన్నట్లు తెలిసింది. చారిటబుల్ డొనేషన్ మ్యాచింగ్ ప్రోగ్రాం ద్వారా నిధుల దోపిడీకి పాల్పడ్డారు ఉద్యోగులు. రాళాలిచ్చినట్లు పత్రాలు సృష్టించి...దానికి సమానమైన నిధులను కంపెనీ నుంచి కాజేశని,. ఎన్జీవోలతో కుమ్మక్కై నిధులను స్వాహా చేసినట్లు జాతీయ ఆంగ్ల పత్రిక టైమ్ ఆఫ్ ఇండియా పేర్కొంది.

# ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తాం.. కిల్ బిల్.. రూ.4 వేల కోట్లు!


## ఇరాన్ నేతలకు హమాస్ అభ్యర్థన

### ఆ దన్నుతోనే అక్టోబరు 7 నరమేధం.. ఇజ్రాయెల్ చేతికి పత్రసహిత ఆధారాలు



**జెరూసలేం:** 'ఇజ్రాయెల్'ను సర్వ నాశనం చేయడానికి ఇరాన్ నుంచి హమాస్ ఉగ్రవాద సంస్థ భారీగా సొమ్మును అభ్యర్థించింది. ఈ 'కిల్ బిల్'... 50 కోట్ల డాలర్లు. మన కరెన్సీలో చెప్పాలంటే రూ.4,295 కోట్లు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఆదివారం ఈ సంగతి వెల్లడించారు. ఇరాన్ నుంచి అంత మొత్తాన్ని హమాస్ నేతలు యాహ్యా సిన్వర్, మహమ్మద్ దీఫ్ ఆర్థిక సాయంగా కోరినట్టు తెలిపే ఆధారసహిత పత్రాలు ప్రస్తుతం ఇజ్రాయెల్ చేతికి చిక్కాయి. సిన్వర్, దీఫ్ ఇద్దరూ ఇటీవల మరణించారు. గాజాపై తాజా దాడుల సందర్భంగా తమ సైనికులకు ఆ పత్రాలు దొరికాయని, వాటిని ఇజ్రాయెల్ రక్షణ బలగాల (ఐడీఎఫ్) 'ఇంటెలిజెన్స్ కేటలాగ్ యూనిట్'కు పంపామని కాట్జ్ తెలిపారు. ఆ పత్రాలు 2020 అక్టోబరు 2021 జూన్ మధ్య కాలానికి చెందినవని, తాజా యుద్ధం నేపథ్యంలో సిన్వర్ వాటిని భూగర్భ సొరంగంలోకి తెచ్చాడని తెలుస్తోంది. ఇరాన్‌హమాస్ దోస్తీకి ఆ పత్రాలు సాక్ష్యాధారాలని కాట్జ్ చెప్పారు. ఇరాన్ అందించిన దన్నుతోనే 2023 అక్టోబరు 7న ఇజ్రాయెలీలపై హమాస్ నరమేధానికి పాల్పడిందని చెప్పారు. 50 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం కావాలని యాహ్యా సిన్వర్, మహమ్మద్ దీఫ్ చేసిన విజ్ఞప్తికి ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ 'కుద్స్ ఫోర్స్' (పాలస్తీనా వ్యవహారాలు) హెడ్ సయీద్ ఇజాదీ ఆమోదం తెలిపారని కాట్జ్ వెల్లడించారు. ఆంక్షలు, ఆర్థిక సమస్యల్లో ఇరాన్ సతమతమవుతున్నప్పటికీ ఇజ్రాయెల్, అమెరికాలతో నెలకొన్న వైరానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ ఆ మొత్తాన్ని అందించడానికి ఇజాదీ ఒప్పుకున్నారని చెప్పారు. హమాస్, హెజ్బొల్లా, హౌతీలతోపాటుగా ఇరాక్, సిరియాల్లోని ఉగ్రవాద సంస్థల దుశ్చర్యలకు మూలం ఇరాన్ అని, 'పాముకు తల' ఇరాన్ అని ప్రపంచమంతా గ్రహించాలని కాట్జ్ కోరారు. దాడులకు సంబంధించిన కచ్చితమైన సమయం, 'అక్టోబరు 7 ప్రణాళికల' గురించి ఇరాన్ నాయకత్వానికి తెలియదని, అయితే ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) శిక్షణ, ఆయుధాలు, నిధులు లేకుండా అక్టోబరు 7న హమాస్ ఊచకోతకు పాల్పడేది కాదని ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ భావిస్తోంది. ఇరాన్ నుంచి రూ.1,300 కోట్ల (154 మిలియన్ డాలర్లు) నిధులు హమాస్ ఉగ్ర సంస్థకు బదిలీ అయినట్టు తెలిపే పత్రాలను ఖాన్ యూనిస్ భూగర్భ సొరంగాల నుంచి ఇజ్రాయెల్ రక్షణ బలగాలు సంపాదించి గత ఏడాది ఫిబ్రవరిలో ప్రదర్శించాయి.

# మీరూ టీచరేగా.. దయచేసి జోక్యం చేసుకోండి



**న్యూఢిల్లీ:** బెంగాల్ టీచర్ల తొలగింపు వ్యవహారంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓ లేఖ రాశారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని.. ఏ తప్పూ చేయని టీచర్లకు న్యాయం జరిగేలా చూడాలని కోరారాయన. 2016 టీచర్ రిక్రూట్‌మెంట్‌లో భారీ మోసం జరిగిందంటూ 25 వేల నియామకాలను ఇటు కలకత్తా హైకోర్టు రద్దు చేయగా.. అటు సుప్రీం కోర్టు ఆ తీర్పును సమర్థించింది. అయితే.. నియామకాల సమయంలో జరిగిన నేరాలు ఖండించదగ్గవే అయినప్పటికీ.. ఏ తప్పూ చేయనివాళ్ల ఉద్యోగాలు పోవడం తీవ్ర అన్యాయం కిందకు వస్తుందని రాహుల్ గాంధీ అంటున్నారు. ఏ తప్పు చేయకుండా చట్టపరంగా ఉద్యోగాలు పొందిన వాళ్లు సైతం నష్టపోవడం ఇక్కడ బాధాకరం. దాదాపుగా దశాబ్దంపాటుగా విధులు నిర్వహిస్తున్న ఈ కళంకం లేని టీచర్లను తొలగించడం.. విద్యా వ్యవస్థకు ఆటంకం కలిగించడమే అవుతుంది. అంతేకాదు.. వాళ్ల కుటుంబాలూ ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతాయి. గతంలో మీరూ ఓ టీచరే కదా. కాబట్టి.. ఈ మానవతప్పిదం కారణంగా జరుగుతున్న అన్యాయాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా. ఏ మోసానికి, తప్పునకు పాల్పడకుండా ఉద్యోగాలు సాధించిన వాళ్లను.. తిరిగి కొనసాగించేలా ప్రభుత్వాన్ని కొరతారని మీకు విజ్ఞప్తి చేస్తున్నా అని లేఖలో రాష్ట్రపతి ముర్మును రాహుల్ గాంధీ కోరారు.

# నువ్వు బెదిరిస్తే.. బెదిరిపోతామా?

## ట్రంప్ టారిఫ్ డెడ్‌లైన్‌పై చైనా



**వాషింగ్టన్:** టారిఫ్‌ల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్ లైన్‌కు తాము భయపడబోమని చైనా స్పష్టం చేసింది. ట్రంప్ ఈ తరహా బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతి కాదనే అభిప్రాయం వ్యక్తం చేసింది. చైనా అమెరికా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం కొనసాగుతోంది. తమ దేశంపై విధించిన 34 శాతం ప్రతీకార సుంకాల విధింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డొనాల్డ్ ట్రంప్ చైనాకు హుకుం జారీ చేశారు. లేదంటే చైనాపై అదనంగా మరో 50 శాతం టారిఫ్ విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇందుకోసం 48 గంటల సమయం కూడా ఇచ్చారు.

**బెదిరిస్తే.. బెదిరిపోతామా**

ఈ తరుణంలో ట్రంప్ విధించిన డెడ్‌లైన్‌పై చైనా ధీటుగా స్పందించింది. అగ్రరాజ్యం బెదిరింపులకు తాము భయపడబోమని స్పష్టం చేసింది. ఈ తరహా ఒత్తిడి, బెదిరింపులు మంచి పద్ధతి కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రతినిధి లియు పెంగ్యు మీడియాకు తెలిపారు.

**మంచి పద్ధతి కాదు**

ట్రంప్ విధించిన 48గంటల డెడ్‌లైన్‌పై అమెరికా మీడియా లియు పెంగ్యుని ప్రశ్నించింది. బదులుగా, పెంగ్యు స్పందిస్తూ.. తమపై ట్రంప్ టారిఫ్ ఒత్తిడి, బెదిరింపులకు లొంగబోము. చైనా మెరుగైన సంబంధాలు కొనసాగించాలంటే ఒత్తిడి,బెదిరింపులకు పాల్పడటం మంచి పద్దని కాదని ఇప్పటికే చెప్పాం. చైనా తన చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాల్ని కాపాడుకుంటుంది' అని చెప్పారు.


**మరిన్ని అమెరికా ఉత్పత్తులపై చైనా టారిఫ్**

మరోవైపు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ సైతం ట్రంప్ వ్యాఖ్యలపై ప్రతీకార చర్యకు సిద్ధమైంది. తన సొంత హక్కులను,ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైతే మరిన్ని అమెరికా ఉత్పుత్తులపై టారిఫ్ విధిస్తామని పునరుద్ఘాటించింది. ట్రంప్ టారిఫ్ బెదిరింపులపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. అమెరికా విధిస్తున్న ప్రతీకార సుంకాలు పూర్తిగా అర్థం లేనివి. ఒక సాధారణ ఏకపక్ష బెదిరింపుగా అభిప్రాయం వ్యక్తం చేసింది.

# అల్లు అర్జున్ అట్లీ AA22 ప్రకటన వచ్చేసింది




పుష్ప - 2 చిత్రంతో సినిమా హద్దులను చెరిపేసిన అల్లు అర్జున్.. ఇప్పుడు మరోసారి పాన్ ఇండియా రేంజ్‌లో గురి పెట్టాడు. అల్లు అర్జున్‌అట్లీ సినిమాపై అధికారికంగా ప్రకటన వచ్చేసింది. కోలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ 'సన్ పిక్చర్స్' అత్యంత భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించడానికి ప్లాన్ చేస్తుంది. నేడు బన్నీ పుట్టినరోజు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ.. 'AA22' పేరుతో చిత్రాన్ని ప్రకటించారు. విజయ్ హీరోగా వరుసగా మెర్సల్, బిగిల్, తేరి చిత్రాలు చేసి తమిళ ఇండస్ట్రీలో హ్యాట్రిక్ కొట్టిన అట్లీ.. ఆ తర్వాత బాలీవుడ్‌కి వెళ్లి నటుడు షారుఖ్ ఖాన్‌తో జవాన్ తెరకెక్కించి అక్కడ కూడా సూపర్ హిట్ అందుకున్నాడు. అలా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటి గుర్తింపు తెచ్చుకున్న సౌత్ ఇండియా స్టార్స్ కలిసి ఒక ప్రాజెక్ట్ కోసం పనిచేస్తే రికార్డ్స్ ఏమైనా మిగులుతాయా..? అంటూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు.



## వచ్చాడు గౌతమ్

స్టెతస్కోప్ పట్టుకున్న చేతి నిండా రుధిరం, కళ్లల్లో రౌద్రం చూస్తుంటే ప్రాణాలు పోయాల్సిన డాక్టర్ హత్య చేశాడా? అనేలా ఉంది 'వచ్చిన వాడు గౌతమ్' పోస్టర్. అశ్విన్ బాబు హీరోగా మామిడాల ఎం.ఆర్. కృష్ణ దర్శకత్వంలో టి. గణపతి రెడ్డి నిర్మిస్తున్న చిత్రం ఇది. వచ్చాడు గౌతమ్ అంటూ ఈ చిత్రంలో అశ్విన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. "అరుణశ్రీ ఎంటర్ టైన్మెంట్స్‌పై గణపతి రెడ్డి నిర్మిస్తున్న మూడో చిత్రం ఇది. గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ 90 శాతం పూర్తయింది. ఈ చిత్రంలో సాయి రోనక్ అతిథి పాత్రలో కనిపిస్తారు" అని చిత్రబృందం పేర్కొంది. రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గౌర హరి, కెమేరా: ఎం.ఎన్. బాల్ రెడ్డి.

# నయనతార@9



చిత్రపరిశ్రమలో క్రేజ్ ఉన్నంత వరకూ వయసు ఓ సమస్యే కాదు. నటి నయనతార విషయంలో ఇదే జరుగుతోంది. నిజం చెప్పాలంటే ఈమె ఇటీవల నటించిన చిత్రాలేవీ ఆశించిన విజయాలను సాధించలేదు. కాగా తాజాగా మాధవన్, సిద్ధార్థ్ కలిసి నటించిన ఈమె నటించిన తాజా చిత్రం టెస్ట్ చిత్రం ఇటీవలే నేరుగా ఓటీటీలో విడుదలైంది. అంతకు ముందు నయనతార టైటిల్ పాత్రను పోషించిన అన్నపూరిణి చిత్రం నిరాశపరచింది. అయితే ఈ సంచలన నటి జయాపజయాలను ఎప్పుడో దాటేశారు. అందుకు ఉదాహరణ ఈమె చేతిలో ప్రస్తుతం ఉన్న చిత్రాలే. పెళ్లి అయ్యింది. ఇద్దరు కవల పిల్లలకు తల్లి కూడా అయ్యారు. అయినా కథానాయకిగా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 9 చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అందులో ఒకటి మన్నాంగట్టి సిన్స్ 1960. నటుడు యోగిబాబు ముఖ్య పాత్రను పోషిస్తున్న ఈ చిత్రానికి విక్కీ దర్శకత్వం వహిస్తున్నారు. రెండావది డియర్ స్టూడింట్స్.. ఇది మలయాళ చిత్రం. సతీష్‌కుమార్, జార్జ్ ఫిలిప్ రేల ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. నటుడు నవీన్ బాలి కథానాయకుడిగా నటిస్తున్నారు. మూడో చిత్రం టాక్సిక్.. ఇది కన్నడ చిత్రం. నటుడు యష్ నాయకుడిగా నటిస్తున్నారు. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. నాలుగో చిత్రం రాకాయి. ఇది నయనతార నటిస్తున్న ఉమెన్ సెంట్రిక్ కథా చిత్రం.సెంథిల్ నలసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఐదో చిత్రం మూక్కుత్తి అమ్మన్ 2 (అమ్మొరు 2). దీనికి సుందర్.సీ దర్శకత్వం వహిస్తున్నారు. దీన్ని ఐసరి గణేశన్‌కు చెందిన వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ సంస్థతో కలిసి నటి కుష్భూకు చెందిన అవ్నీ మూవీ మాక్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆరో చిత్రాన్ని దురై సెంథిల్ కుమార్ దర్శకత్వంలో నటిస్తున్నారు. ఇది నయనతార నటించే 81వ చిత్రం. ఏడో చిత్రం మలమాళ చిత్రం. నటుడు మోహన్‌లాల్, మమ్ముట్టిలతో కలసి నటిస్తున్నారు. దీనికి మహేశ్ నారాయణన్ దర్శకుడు. ఎనిమిదో చిత్రాన్ని నటుడు రవిమోహన్‌కు జంటగా నటిస్తున్నారు. మోహన్‌రాజా దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం తనీఒరువన్‌కు సీక్వెల్. ఇక తొమ్మిదో చిత్రం హాయ్. ఇందులో యువ నటుడు కవిన్ కథానాయకుడిగా నటిస్తున్నారు. దీనికి విష్ణు ఎడ్వన్ దర్శకుడు. ఇలా ఏక కాలంలో తమిళం, కన్నడం,మలయాళం భాషల్లో 9 చిత్రాల్లో నటిస్తున్న ఏకైక కథానాయకి నయనతార మాత్రమే అని చెప్పవచ్చు. అదే విధంగా ఈ సంచలన నటి త్వరలోనే సెంచరీ కొట్టడానికి సిద్ధం అవుతోందన్నమాట.

## కథ విన్నారా?



బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్, దర్శకుడు బాబీ (కేఎస్ రవీంద్ర) కాంబినేషన్ లో ఓ మూవీ రూపొందించడానికి సన్నాహాలు మొదలయ్యాయనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఇటీవల హృతిక్ రోషన్ ను కలిసి ఓ కథ వినిపించారట బాబీ. ఈ స్టోరీ లైన్‌కు ప్రాథమికంగా అంగీకారం తెలిపారట హృతిక్. దీంతో ప్రస్తుతం స్క్రిప్ట్‌కు మరింత మెరుగులుదిద్దే పనిలో దర్శకుడు బాబీ బిజీగా ఉన్నారని సమాచారం. మరోసారి హృతిక్ రోషన్ ను కలిసి, బాబీ ఫైనల్ స్క్రిప్ట్ నరేషన్ ఇవ్వనున్నారట. అప్పుడు ఈ స్టోరీకి హృతిక్ రోషన్ ఫైనల్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఈ కాంబినేషన్ సెట్ అయినట్లేనని ఫిల్మ్‌నగర్ టాక్. ఇక ఈ మూవీని భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించనున్నారని భోగట్టా. మరి.. హృతిక్ రోషన్ కథ విన్నారా? హృతిక్-బాబీల కాంబినేషన్ సెట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఇదిలా ఉంటే హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించిన స్పై యాక్షన్ డ్రామా 'వార్ 2' చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఆదిత్యా చోప్రా ఈ సినిమాను నిర్మించారు.



# ప్రభాస్ ఫ్యాన్స్ ఫ్రస్టేషన్..
## సందేహాలు తీర్చిన మారుతి

పాన్ ఇండియా హీరో అయిన తర్వాత ప్రభాస్ సినిమాలన్నీ ఆలస్యమవుతూనే ఉన్నాయి. ప్రతిదీ చెప్పిన సమయానికి అస్సలు రిలీజ్ కావట్లేదు. లెక్క ప్రకారం 'రాజాసాబ్' ఈ 10వ తేదీన రిలీజ్ కావాలి. కానీ వాయిదా గురించి నిర్మాణ సంస్థ నుంచి ఎలాంటి అప్డేట్ లేదు. దీంతో అభిమానులు ఫుల్ ఫ్రస్టేషన్ లో ఉన్నారు. చాన్నాళ్ల క్రితం రాజాసాబ్ మూవీ సెట్స్ పైకి వెళ్లింది. కానీ ఇప్పటికీ షూటింగ్ పూర్తవలేదు. దీంతో ఈ ఏడాది రిలీజ్ అవుతుందా వచ్చే ఏడాది థియేటర్లలోకి వస్తుందా అని ఫ్యాన్స్ తెగ టెన్షన్ పడుతున్నారు. తాజాగా డైరెక్టర్ మారుతిని ట్విటర్ లో అదే ప్రశ్న అడిగారు. తాజాగా తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్ని దర్శకుడు మారుతి దర్శించుకున్నాడు. ఆ ఫొటోలు పోస్ట్ చేయగా 'రాజాసాబ్' రిలీజ్ ఎప్పడని ఫ్యాన్స్ అడిగారు. దీంతో మారుతి సమాధానమివ్వాల్సి వచ్చింది. 'రిలీజ్ అనేది నా ఒక్కడి చేతుల్లో లేదు. ఎలాంటి అప్డేట్ అయినా పీపుల్స్ మీడియా నిర్మాణ సంస్థ ఇస్తుంది' అని మారుతి చెప్పకొచ్చాడు. షూటింగ్ అప్డేట్ గురించి మరో అభిమాని అడగ్గా.. 'కొంత టాకీ, పాటల షూటింగ్ ఇంకా పెండింగ్ లో ఉంది. చాలా గ్రాఫిక్స్ సంస్థలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నాయి. కొన్ని సంస్థలు ఇచ్చిన ఔట్ పుట్ బాగుంది. చిత్రీకరణ పూర్తవగానే పాటలు రిలీజ్ చేస్తాం. మా కష్టాన్ని చూపించేందుకు మేం కూడా ఎదురుచూస్తున్నాం' అని డైరెక్టర్ మారుతి చెప్పకొచ్చాడు. డైరెక్టర్ చెప్పిన దానిబట్టి చూస్తే ఈ ఏడాదిలో రాజాసాబ్ రిలీజ్ కష్టమే అనిపిస్తుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# క్రీడా వార్తలు SPORTS NEWS



# మారని సీఎస్‌కే తీరు..
## వరుసగా నాలుగో ఓటమి

ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఓటముల పరంపర కొనసాగుతోంది. ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో సీఎస్‌కే పరాజయం పాలైంది. 220 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. సీఎస్‌కే బ్యాటర్లలో డెవాన్ కాన్వే (49 బంతుల్లో 69) టాప్ స్కోరర్‌గా నిలవగా.. శివమ్ దూబే (27 బంతుల్లో 42), రచిన్ రవీంద్ర (36), ధోని (27) పర్వాలేదన్పించారు. ఈ మ్యాచ్‌లో కూడా సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (1) నిరాశపరిచాడు. పంజాబ్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్ రెండు వికెట్లు పడగొట్టగా.. మాక్స్‌వెల్, యష్ ఠాకూర్ ఓ వికెట్ సాధించాడు. డెవాన్ కాన్వే రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సీఎస్‌కేకు ఇది వరుసగా నాలుగో ఓటమి కావడం గమనార్హం.

**ఆర్య విధ్వంసం..**

అంతకుముందు బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. పంజాబ్ బ్యాటర్లలో ప్రియాన్ష్ ఆర్య (7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103) విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. ప్రియాన్ష్ కేవలం 39 బంతుల్లోనే తొలి ఐపీఎల్ శతకాన్ని అందుకున్నాడు. అతడితో పాటు శశాంక్ సింగ్ (52), జాన్సెన్ (34) పరుగులతో రాణించారు. సీఎస్‌కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్, అశ్విన్ తలా రెండు వికెట్లు సాధించగా.. నూర్, ముఖేష్ చెరో వికెట్ సాధించారు.

# ప్రియాన్ష్ విధ్వంసకర సెంచరీ..
## ఐపీఎల్ చరిత్రలోనే తొలి ప్లేయర్‌గా



ఐపీఎల్ 2025లో ముల్లాన్‌పూర్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ యువ సంచలనం ప్రియాన్ష్ ఆర్య విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. ఇన్నింగ్స్ తొలి బంతి నుంచే సీఎస్‌కే బౌలర్లను ఆర్య ఊతికారేశాడు. ముల్లాన్‌పూర్ మైదానంలో సిక్సర్ల మోత మోగించాడు. పతిరానా, అశ్విన్ వంటి వరల్డ్‌క్లాస్ బౌలర్‌ను సైతం 24 ఏళ్ల ఆర్య వదలేదు. ఓ వైపు క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నప్పటికి ప్రియాన్ష్ మాత్రం తన విధ్వంసాన్ని ఆపలేదు. ఈ క్రమంలో కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాన్ష్ అందుకున్నాడు. ఓవరాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న ఈ ఢిల్లీ క్రికెటర్.. 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా సరిగ్గా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్ (30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్ (37), మిల్లర్ (38) ఉన్నారు. అదే విధంగా ఐపీఎల్‌లో అత్యంతవేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్ (58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు.

**ఎవరీ ప్రియాన్ష్ ఆర్య..?**

24 ఏళ్ల ప్రియాన్ష్ ఆర్య లిస్ట్‌ఎ క్రికెట్‌లో ఢిల్లీ తరపున ఆడుతున్నాడు. అతడి తల్లిదండ్రులు పవన్ ఆర్య, రాధా బాల ఇద్దరూ ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. న్యూఢిల్లీలోని అశోక్ విహార్‌లో పెరిగిన ప్రియాంష్‌కు చిన్నతనం నుంచే క్రికెట్‌పై మక్కువ. ప్రియాన్ష్‌కు అతడి తల్లిదండ్రులు ఎంతో మద్దతుగా నిలిచారు. ఇటు క్రికెట్, అటు విద్యను బ్యాలెన్స్ చేసుకుంటూ ఆర్య ముందుకు సాగాడు. ఆర్య ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని స్వామి శ్రద్ధానంద్ కళాశాల నుండి బి.ఎ. పూర్తి చేశాడు. ఇక ప్రియాన్స్ ఆర్యా 2019లో భారత్ అండర్19 జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ఇప్పుడు భారత సీనియర్ జట్టు తరపున ఆడుతున్న యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్‌తో కలిసి అతడు ఆడాడు. అయితే ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2024 ద్వారా ప్రియాన్ష్ వెలుగులోకి వచ్చాడు. ఈ ఏడాది డీపీఎల్‌లో సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్ తరపున ఆర్య ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొట్టి ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయాడు. టోర్నీ ఆసాంతం ప్రియాన్ష్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ టోర్నీలో ఆర్య 198.69 స్ట్రైక్‌రేటుతో 608 పరుగులు చేశాడు. టీ20ల్లో కూడా మంచి రికార్డు ఈ యువ క్రికెటర్‌కు ఉంది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 356 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే అతడిని ఐపీఎల్ మెగా వేలంలో పంజాబ్ సొంతం చేసుకుంది. ఐపీఎల్‌లో సీఎస్‌కే ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటి వరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జైసూర్య పేరిట ఉండేది. జైసూర్య ముంబై ఇండియన్స్ తరపున సీఎస్‌కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు

**ఐపీఎల్‌లో సెంచరీ చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వీరే**

షాన్ మార్ష్ vs రాజస్తాన్ రాయల్స్ 2008
మనీష్ పాండే vs దక్కన్ ఛార్జెర్స్, 2009
పాల్ వాల్తాటి vs సీఎస్‌కే, 2009
దేవదత్ పడిక్కల్ vs రాజస్తాన్, 2021
రజత్ పాటిదార్ vs లక్నో, 2022
యశస్వి జైస్వాల్ vs ముంబై ఇండియన్స్, 2022
ప్రభసిమ్రాన్ సింగ్ vs ఢిల్లీ క్యాపిటల్స్, 2023
ప్రియాంష్ ఆర్య vs సీఎస్‌కే, 2025*



# రోహిత్ శర్మకు అరుదైన గౌరవం..!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కనుంది. ముంబైలోని ఐకానిక్ వాంఖడే స్టేడియంలో రోహిత్ శర్మ పేరు మీద ఒక స్టాండ్ ఏర్పాటు చేసేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం.. తాజాగా జరిగిన సమావేశంలో ఎంసీఎ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భారత కెప్టెన్‌గా అతడి విజయాలను ఈ ప్రత్యేక గౌరవంతో గుర్తించాలని ఎంసీఎ భావిస్తోంది. అదే విధంగా వాంఖడే స్టేడియంలోని స్టాండ్స్, వాక్‌వేలకు శరద్ పవార్, దివంగత విలాస్‌రావ్ దేశ్‌ముఖ్, అజిత్ వాడేకర్, ఏక్‌నాథ్ సోల్కర్, దిలీప్ సర్దేశాయ్, డయానా ఎడుల్జీ వంటి దిగ్గజాల పేర్లు పెట్టాలని కొంతమంది ఎంసీఏ సభ్యులు సూచిస్తున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. దీనిపై ఎంసీఏ త్వరలోనే ఓ ప్రకటన విడుదల చేసే అవకాశముంది.

**ధోని తర్వాత..**

భారత క్రికెట్ చరిత్రలో కెప్టెన్‌గా రోహిత్ శర్మ తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకున్నాడు. ఎంఎస్ ధోని తర్వాత భారత జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ శర్మ భారత్‌కు టీ20 వరల్డ్‌కప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ను అందించాడు. ఎంఎస్ ధోని కెప్టెన్‌గా భారత్‌కు 3 ఐసీసీ ట్రోఫీలను అందించాడు. ధోని కెప్టెన్సీలో 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీని ఇండియా గెలుచుకుంది. రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు.

# చరిత్ర సృష్టించిన ఎంఎస్ ధోని..



ఐపీఎల్ 2025లో ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోని అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో వికెట్ కీపర్‌గా ధోని తన 150వ క్యాచ్‌ను అందుకున్నాడు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్ నేహల్ వధేరా క్యాచ్‌తో ధోని ఈ ఫీట్ సాధించాడు. తద్వారా ఐపీఎల్‌లో 150 క్యాచ్‌లు పట్టిన తొలి వికెట్ కీపర్‌గా ధోని రికార్డులకెక్కాడు. ఈ ఫీట్‌ను ఇప్పటివరకు ఎవరూ సాధించలేకపోయారు. ధోని ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 154 క్యాచ్‌లు తీసుకున్నాడు. అందులో నాలుగు క్యాచ్‌లు ఫీల్డర్‌గా తీసుకున్నాడు. ఇక అరుదైన ఘనత సాధించిన జాబితాలో ధోని తర్వాతి స్థానంలో దినేష్ కార్తీక్ (137) ఉన్నాడు.

**ఐపీఎల్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్లు వీరే..**

ఎంఎస్ ధోని 150 క్యాచ్‌లు, దినేష్ కార్తీక్ 137
వృద్ధిమాన్ సహా 87, రిషబ్ పంత్ 76
క్వింటన్ డికాక్ 66

**ఆర్య సూపర్ సెంచరీ..**

ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. పంజాబ్ బ్యాటర్లలో ప్రియాన్ష్ ఆర్య (7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103) సెంచరీతో చెలరేగగా.. శశాంక్ సింగ్ (52), జాన్సెన్ (34) పరుగులతో రాణించారు. సీఎస్‌కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్, అశ్విన్ తలా రెండు వికెట్లు సాధించగా.. నూర్, ముఖేష్ చెరో వికెట్ సాధించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com